Regd. No: H/NL 18

ఏడిప్రతి 50 పైసలు

శుక్రవారం 25-6-76

మా రైస్ మిల్లులకు
ఏనుగు మార్కు
రబ్బరు రోలర్లు
వాడండి.
—డీలరు—
సాధు నారాయణరావు
అండ్ కంపెనీ
ఫోన్ : 929 నెల్లూరు.

ప్రజాబంధు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 26

అన్ని సూట్ల
యూనిఫారం
వస్త్రములకు
మాడరన్ స్టోర్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోరూం : మోడి ఫ్యాక్టరీ

పట్టభద్రుల ఎన్నిక- పోటీ ఇద్దరి మధ్యనే!

ఈసారి పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య దాదాపు పన్నెండువేలట! దానిష్టమొచ్చినట్లు పెరిగిపోయింది! అసలు పట్టభద్రులనేవాళ్ళు కమంతకాముగా ఓటర్లుగా చేరేఁజులేరు- ఎవరో ఒకరు కోరితే చేర్చాలు పెట్టడం తప్ప! దీనిబట్టే తమకు వ్యతిరేకించిన స్థానంపట్ల పట్టభద్రులకు ఎంతమాత్రం శ్రద్ధానక్తులుండేది విదిత మవుతుంది. ఉపాధ్యాయ స్థానాన్ని రద్దు చేస్తామంటారు; పట్టభద్రులకే అనాసక్తంగావున్న ఈ స్థానాలను మాత్రం వుంచడమెందుకు?

ఇంతేకాకుండా అసలు పేరుతో అయితే అక్షరక్రమం ప్రకారం సంజీవరెడ్డి పేరు బ్యాలెట్ పేపరులో అభరిదిగా వుండేది. ఇప్పుడది మొదటిదిగా వచ్చింది. 'సంజీవరెడ్డి అనం' అని కాకుండా, అనం సంజీవరెడ్డి అని మార్చుకున్నందువల్ల బ్యాలెట్ పేపరులో తొలిపేరు సంజీవరెడ్డి అయింది.

మా రాజకీయ పరిశీలకుడు

అభ్యర్థుల ప్రచారం ఈ వారం పతాక స్థాయిని అందుకొంది. సందడి, సంచలనం ఎల్లెడలా కన్పిస్తున్నాయి. అందులో సంజీవరెడ్డి మరీ ఓవరాల్ దినట్టున్నాడు. సంజీవరెడ్డి, జనార్దనరెడ్డి చిత్తూరుజిల్లా విజయయాత్ర ముగించుకొని నెల్లూరుమీద పడివున్నారు. మంత్రి అనం వెంకటరెడ్డి నెల్లూరుజిల్లా కలియదిరిగి, చిత్తూరుజిల్లా సుడిగాలి పర్యటనలో వున్నాడు. ఇక యిక్కడ అనంవారి వర్గంలో అందరూ నలుపైపుల పరపకొని పనిచేస్తున్నారు. గడప పూజలుకూడా పూర్తి అయినట్టుంది; పోలింగ్ వీర్పాట్లలో వున్నట్టున్నారు.

చిత్తూరుజిల్లాలో మెజారిటీ సంజీవరెడ్డిదే ననేమాట ఘంటాపథంగా వినబడుతున్నది. సంజీవరెడ్డి వర్గంవారి ప్రచారపు మాట కాదది; చిత్తూరుజిల్లావాళ్ళే ధృఢంగాచెబుతున్నారు. 'చిత్తూరుజిల్లా సంజీవరెడ్డికి మెజారిటీ యిస్తుంది. ఇక అయన విజయం మీ మీద ఆధారపడివుంది' అన్నాడు చిత్తూరుజిల్లా కలయతిరిగిన రాజకీయేతర ముఖ్యులొకరు. దీనినిబట్టే చిత్తూరుజిల్లా పరిస్థితిని అవగాహన చేసుకోవచ్చు.

ఇక నెల్లూరుజిల్లా పరిస్థితి? చిత్తూరు జిల్లాకు భిన్నంగా వుంటోదని మాదృఢమైన వూహ. అభిమానంతోనో, ప్రచారం కోసమో నిరాధారంగా చెప్పున్న మాట కాదిది. పరిస్థితులను లోతుగా అవగాహన చేసుకున్న ఫలితంగా వస్తున్న నిర్ధయం యిది. అభ్యర్థులు నలుగురిలో మోసం వుండబోయేది సంజీవరెడ్డి ఒక్కడికే. అ వాస్తవాన్నికూడా పరిగణనకు తీసుకోక పోవడంలేదు.

వై. సి. రంగారెడ్డిగారి ప్రచారం హెచ్చుతగ్గులు లేకుండా ఆర్భాటాలు లేకుండా జరిగిపోతున్నది. కాని గత పర్యాయం వున్న ఊపు ఈసారి కనపడడమేలేదు. రంగారెడ్డిగారికి సంబంధించి అదికొట్టనచ్చినట్టు కనపడుతున్నది. రంగారెడ్డిగారు స్వయంగా కలుసుకోలేక పోతున్నారు...అనే మాటతో సానుభూతి సంపాదించే ప్రయత్నంతప్ప యింకో ప్రచార సాధనం వారికిలేదు. వారి బలహీనత అదే ఈసారి యింకో ముఖ్యమైన బలహీనత, గత పర్యాయంవలె రంగారెడ్డికి తీవ్రంగా పనిచేసే కాంగ్రెస్‌వర్గంలేదు. ఈ బలహీనతలు రెండూ చిన్నవికావు. చిత్తూరుజిల్లాలో జనసంఘానికంత ప్రాబల్యంలేదు. అందువల్ల రంగారెడ్డిగారికివచ్చే ఓట్లు కూడా తక్కువగా వుంటాయి. నెల్లూరుజిల్లాలో నెల్లూరు, గూడూరు, కావలి పట్టణాలలో వారికి కొంత బలముంది. ఇతర పాకెట్లు లేవనికాదు; ఉన్నాయి; కాని ఓట్లుండే పాకెట్లుకాదు. గుంటూరు వగైరా పాకెట్లనుండి జనసంఘ ప్రచారకులువచ్చి పనిచేస్తు

—కొరవ 6 వ పేజీలో

గునుపాటికి శాసన మండలి అభ్యర్థిత్వం

స్వతంత్రుడుగా శ్రీనివాసులురెడ్డి?




అదృష్టవంతులైన భాగ్యశాలురెక్కడున్నా తట్టి లేపి కొగలించుకొంటుంది అదృష్టదేవత! అటువంటి అదృష్టవంతుడు శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి.

గునుపాటి యిప్పుడు స్థానిక సంస్థల నుండి ఎన్నికైన ఎం. ఎల్. సి. దానిగడువు అయిపోవస్తున్నది. వాటికి యిప్పట్లో ఎన్నికలు జరిగే అవకాశంలేదు. అందువల్లే తన పదవికి మధ్యలో 'బ్రేక్' రాకుండా, ఎం ఎల్.సి గా పాతికేండ్లను పొందగలిగాడు గునుపాటి. అందులో శాసనసభనుండి శాసనమండలికి ఎన్నికకావలసినవారిలో గునుపాటి ఒకఅభ్యర్థిగా నియమింపబడినాడు. ఇప్పుడు శాసనసభ నుండి ఎన్నికకాబే ప్రయాసలేని విషయం. అందువల్ల గునుపాటి రెండవసారి ఎన్నికై నట్లే భావించవచ్చు గునుపాటిని మొదట ఎం ఎల్.సి. చేసింది శ్రీ బ్రహ్మానంద రెడ్డి. ఇప్పుడు వెంగళరావు, ముఖ్యమంత్రి ఎవరైనా మన గునుపాటి కదలికి వలంటీ బడికి తిరుగుడదు! ఎం. ఎల్. సి గా మరో అరేళ్లపాటు జాపసాగబోతున్న

—కొరవ 6 వ పేజీలో

Vijaya
ప్రెస్టీజ్
ప్రెషర్ కుక్కర్
తగ్గింపు ధరలు



6 లీటర్లు రూ 189
7.5 ,, రూ 220
10 ,, రూ 250
12 ,, రూ 275
పన్నులతోసహా

డీలర్స్
విజయా స్టోర్స్
PHONE : 190
చిన్నబజారు :: నెల్లూరు

డూప్లికేట్
డాక్టర్లు- మందులు

సమాజానికి డూప్లికేట్ మందులు ఎంత ప్రమాదమో నకిలీ డాక్టర్లుకూడా అంతే. పి. యం. పి. మొదలగు బోర్డులు పుట్టగొడుగుల్లా పిగిలిపోయాయి. షెడ్యూల్డ్ మందు (Scheduled Medicines) లైన పెనిసిలిన్, క్లోరామైసిన్, కాంపౌన్ మొదలగు మందులు విక్రయించడానికి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ యాక్టు (సెక్షన్-15) ప్రకారం శిక్షార్హులగుదురు. బాధితులైన పేషెంట్లు లేక సంఘ శ్రేయోభిలాషులెవరైనను పోలీసువారికి తెలిపితే యీ ఫేక్ డాక్టర్లను శిక్షించుటకు అవకాశము కలుగును.

INDIAN MEDICAL ASSOCIATION
A. P. STATE BRANCH

WEBERS

Engineers, Manufacturers, Contractors & Suppliers

Require

Sales Officers

Qualification : B. Sc., (Mathematics)

Candidates should be able to speak English fluently and should be able to work hard with initative. Experience in selling is preferable.

Sales Representatives

Qualification : Minimum S S. L. C.

Candidates with experience in selling Electrical Products will be given preference. They should be smart and prepared to travel extensively.

Stenographer

Qualification : Higher Typing and Lower Shorthand

Salary to commensurate with qualification and experience.

Electricians/Wiremen

Either Fresh I. T. I. Candidates or persons with experience in Electrical/Wiring.

Sales staff will be paid salary and commission on sales to commensurate with their qualification and experience.

Electricians will be paid salary ranging from Rs. 150 to Rs. 250 according to their experience.

Apply to Managing Director.

WEBER ELECTRIC PRIVATE Ltd,
INDUSTRIAL ESTATE,
NELLORE- 4.

గవర్నమెంటు ప్రీ ఒకేషనల్ ట్రయినింగ్ సెంటర్

వాకాడు :: నెల్లూరు జిల్లా.

1) ఈ కేంద్రమునందు-

వీనవిద్యార్థులకు అనుకూలంగా ప్రభుత్వ కార్యక్రమంద, సాంకేతిక విద్యయందు శిక్షణ ఏర్పాట్లు కలిగించబడి వున్నది. ఈ కోర్సు పూర్తిచేసిన వారు I T I, J T S. చదువులకుగాని– ఉద్యోగములకుగాని వెళ్ళగల అవకాశమున్నది.

2) ప్రవేశార్హతలు-

11 సంవత్సరముల నుండి 14 సంవత్సరముల లోపల వయస్సుకలిగి, 5 వ తరగతి ఉత్తీర్ణులైయుండిగాని, 6, 7 తరగతులు చదివి, ఆర్థిక పరిస్థితుల వల్లగాని, విద్యయందాసక్తి లేనందునగాని, పైచదువును చదవలేనివారు.

3) శిక్షణ-

ఈ శిక్షణకాలము 3 సంవత్సరములు. ఫిట్టింగ్, వడ్రంగము, మౌల్డింగ్ వెల్డింగ్, షీట్ మెటల్, సింపుల్ ఒర్నిగ్, మరియు కమ్మరము అను 7 వృత్తులయందు అనుభవముగల ఉపాధ్యాయులతో శిక్షణ ఒసగబడును.. తెలుగు, ఇంగ్లీషు, సాంఘికశాస్త్రము, విజ్ఞానశాస్త్రము, గణితశాస్త్రము మొదలగు సాధారణ విద్యలయందుకూడా శిక్షణ యివ్వబడును.

4) దరఖాస్తుఫారము-

1) విద్యార్థి పూర్తిపేరు:
2) తండ్రి లేక సంరక్షకుని పేరు:
3) వివాసము:
4) సంవత్సరాదాయము:
5) విద్యార్థి విద్యార్హతలు.
6) పుట్టిన తేదీ:
7) చదువు మానుటకుగల కారణములు:
8) దరఖాస్తుదారుని సంతకము:

పై అర్హతలుగల విద్యార్థులు వివరములు తెల్లకాగితముపై పై విధముగా దరఖాస్తు తే 5—7—1976 ది లోపల ప్రీ ఒకేషనల్ ట్రెయినింగ్ సెంటర్, హెడ్మాస్టరుగారికి వంపవలెను. సెలక్షన్ కమిటీ నిర్ణయించిన తేదీన ఇంటర్వ్యూకు స్వంత ఖర్చులతో హాజరుకావలెను.

సెలక్టు కాబడిన విద్యార్థులకు నెల 1 కిరూ 10 లు స్టయిపండు యివ్వబడును. సాంకేతిక విద్యయందగల అభిరుచిబట్టి వయసు పరిమితి 16 సంవత్సరముల వరకు సడలింపబడును. వీరికి ఉచిత హాస్టల్ వసతులు కలవు.

యస్. జనార్దనరెడ్డి,
కరస్పాండెంటు.

జిమ్మార్ పైపు

శ్రీ నల జేష్ఠ బహుళ త్రయోదశి
25-6-1976 శుక్రవారం

డాక్టర్ కోవూర్

కాకాలు తగవాన్లు స్వామిజీలు మహర్షులు అమ్మలు మాతాజీలు వగైరాలపైన, వారు బనంలో పగబట్టుకొని వ్యాపింపజేస్తున్న అంధవిశ్వాసాలపైన ఎత్తిన కత్తి దించకుండా యుద్ధం సాగిస్తున్న శ్రీలంక హేతువాది, ప్రపంచ ప్రఖ్యాత మానసిక తత్వవేత్త డాక్టర్ అబ్రహాం టి. కోవూర్ ఇటీవల మనదేశానికివచ్చి, ఆరువారాలపాటు ఎనిమిది రాష్ట్రాలు పర్యటి చారు. ఆయన ఉపన్యాసంవిని, ప్రదర్శనచూచే సదవకాశం మన నెల్లూరీయులకు కూడా 25 తేది సాయంకాలం కలుగబోతూంది.

డాక్టర్ కోవూర్ దాదాపు పదమూడేళ్లుగా సాగిస్తున్న ఈ హేతువాదోద్యమం ఇటానికి అంధ్రదేశానికి క్రొత్త దేమీ కాదు. ఏనాడో కందుకూరు వీరేశలింగం పంతులు వంటి మహానీయులు మనలోని మూఢవిశ్వాసాలను పారద్రోలడానికి, ప్రజలను హేతువాదోన్ముఖులను చేయడానికి మహోద్యమాలనే నడిపారు. కానీ యుగయుగాలుగా ఈదేశ ప్రజల అంతరాంతరాల్లో బలంగా లోతుగా నాటుకొని పెరిగిన ఈ విషవృక్షాన్ని కూకటివేళ్లతో పెళ్ళగించడం ఒక సంస్కర్తకు ఆలివి అయ్యేపనికాదు; ఒకనాటి ఉద్యమంతో పూర్తిఅయ్యేపనికాదు.

డాక్టర్ కోవూర్ నిర్వహిస్తున్న ఉద్యమం పాతదే కావచ్చుకానీ, దాన్ని అయనొక కొత్తపద్ధతిలో సాగిస్తున్నాడు. ఆయన అతీంద్రియశక్తులు లేవంటాడు; మానవాతీతమైంది ఏదీ లేదంటాడు; బాబాలు యోగులు కనుకట్టువిద్యతో హస్తలాఘవంతో జనాన్ని మోసగిస్తున్నారంటాడు; వారు చెప్తున్నదీ చేస్తున్నదీ కేవలం బూటకమనీ, తమ ఉదరపోషణార్థం వారు అమాయిక ప్రజలను మూఢవిశ్వాసాలలో ముంచెత్తుతున్నారని, వారి చుట్టూచేరిన కొందరు తమ స్వార్థ ప్రయోజనాలకోసం వారిని బలపరుస్తూ ప్రచారం సాగిస్తున్నారని అంటున్నాడు. ఈరకే ఈ మాటలనేసి గమ్మునుండిపోతే అయన్నెవరూ అంతగా పట్టించుకొనక పోయివుండేవారేమో! కానీ కోవూర్ సవాళ్ళు విసురుతున్నాడు. తనవాదన నిజంకాదని, మానవాతీత శక్తులనేవి వున్నాయని నిరూపించినవారికి లక్ష రూపాయల బహుమానం ఇస్తానని అయన ప్రకటించాడు. ఈ సవాలు ప్రకటించి ఇప్పటికి పదమూడు సంవత్సరాలైంది. అంతేకాదు; డాక్టర్ కోవూర్ సవాలును గెల్చుకున్నవాడికి వదివేల డాలర్లు యిస్తానంటూ ఒక అమెరికా ప్రకటిస్తున్నాడు. ఇంతవరకు ఈ సవాళ్ళకు సమాధానాలంటూ రాలేదు.

ఐతే కేవలం ఈ లక్షరూపాయల సవాళ్ళే కోవూర్ వాదానికి బలం యిస్తున్నాయని మాఉద్దేశంకాదు. బిడికెలో బూడిద తీసి యిచ్చిన బాబాకు మనం సాగిలబడి దణ్ణంపెడ్తాం. క్షణంలో కాయిత్తు తిని యిచ్చిన యోగిని మనం వెంటనే నమ్ముతాం. మన ఈఅతిబాధలేవో వారు తీర్చగలరని ఆశిస్తాం. సులభంగా వ్యక్తులను నమ్మించగల్గే అవకాశం ఉపాయం వారికి వుండడంవల్లనే దేశంలో పుట్టగొడుగులమాదిరివుట్టుకొస్తుందీజాతి. వారిని ఎదుర్కొనడం సులువుకాదు; వారిని గుడ్డిగా నమ్మేవార్ని హేతువాదం వైపు మళ్లించడం సులభంకాదు కోవూర్ లక్షరూపాయల సవాలును ఈదృష్టితో అర్థంచేసుకొంటే, అయన వ్యయక్కాన్ని మనం హర్షించవలం.

కోవూర్ ప్రధానంగా హేతువాది. ప్రజల్లో హేతువాదం ప్రచారంచేయడమే అయన లక్ష్యం. బాబాలు, స్వామీజీలు హేతువాదానికి ప్రబల విరోధులు గనుక వారి మీద అయన ధ్వజమెత్తాడు. దురదృష్టవశాత్తు ఈదేశంలో విద్యావంతులు విజ్ఞానవంతులు కూడా హేతువాదానికి దూరంకావడమేగాక అంధవిశ్వాసాలకు తలొగ్గుతున్నారు; బాబాలమహిమలకు మంత్రముగ్ధులవుతున్నారు. అంతేకాదు; కడకు భగవంతుడుతప్ప మరొక మానవాతీత శక్తిలేదని విశ్వసించే ఆస్తికులు సైతం ఈ ఊబిలో చిక్కుకుంటున్నారు. అందువల్లనే ప్రగతిని నిరోధించే మూఢవిశ్వాసాలను రూపుమాపాలని, అందుకు యువతరం ముందుకురావాలని ఇటీవల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హెచ్చరించారు.

ఇటువంటి పరిస్థితుల్లో డాక్టర్ కోవూర్ ఉద్యమాన్ని యువకులు, విద్యావంతులు ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా వుంది. అయన అభిప్రాయాలన్నిటితో అందరూ ఏకీభవించలేకపోవచ్చు కానీ అయన మూలసిద్ధాంతం ఈదేశానికి అవసరం. మునుపటికంటే ఇప్పుడు మరింత అవసరం. మనలోని మూఢవిశ్వాసాలను శాశ్వతంగా సమాధిచేయనిదే ఈదేశానికి అభ్యుదయం అనేది వుండదని, ఈజాతికి పురోగతి వుండబోదని మనం ఎంత త్వరగా గుర్తించి మేల్కొంటే అంతమంచిది.

——

జనవాణి

పరీక్షాఫలితాలు– పరిశీలనాంశాలు

10 తరగతి, ఇంటర్ పరీక్షాఫలితాలు నానాటికి తీసికట్టుగా తయారవడానికి కారణమేమిటో శాస్త్రీయంగాపరిశీలించడం అవసరం. 10 తరగతి విద్యార్థులు ఆతరగతి పాఠ్యపుస్తకాలు మాత్రమే చదువుతున్నారు. కానీ పరీక్షల్లో 9 తరగతి లెక్కలు, సైన్సు సోషల్స్టడీస్నుంది 50 మార్కులమేరకు ప్రశ్నలిస్తున్నారు. అంటే 10 తరగతి గాంభీర్యకోర్సు అన్నమాట 9 తరగతిని పరీక్షల్లేవుగనుక ఆపాఠాలను అంతగా శ్రద్ధ చేయడంతో పిల్లకాయలు ఎస్. ఎస్. సి. పరీక్షలతప్పి కూచుంటున్నారు. 9 తరగతిలో కఠినమైన పరీక్షపెట్టి ఆ లోటుపాట్లను అంతటితో పూర్తిచేస్తే, 10 తరగతి పరీక్షల్లో ఎక్కువమంది పాసవుతారు.

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రతిసబ్జెక్టుకూ ఒక పుస్తకం చదవాలి. రెండోసంవత్సరం వచ్చేసబ్జెక్టుకొక పుస్తకం. రెండేళ్ళ పోర్షనూకలిపి ప్రశ్నలిస్తారు ఉదాహరణలో చదివిన పాఠాలను పక్కన బాఠాలోగాక, మూడో ఏడు మార్చిలో పరీక్షిస్తారు. టెక్నికల్ కోర్సులకు ఈ పద్ధతి అవసరమే కాని, ఇంటర్లో ఏ సంవత్సరం పరీక్ష ఆ సంవత్సరాంతంలో పెట్టేస్తే మందిఫలితాలు వస్తాయనుకుంటా.

ఫలితాలు మరీ దారుణంగా వుంటున్నాయిగనుక ఇటువంటి తరణోపాయమేదైనా ఆలోచించడం అవసరం

చింతలపాళెం —జి. దేవిడ.

★

ఆర్. టి. సి. బస్సులు

ఆర్. టి. సి. బస్సులకు వేళా పాళా వున్నట్టులేదు పది, పదిహేను నిమిషాలు ఆలస్యమైతే ఫర్వాలేదు ఎక్కడో రైల్వే గేటు అడ్డగించిందనో, మరే ఇతర కారణమో చెప్పకోవచ్చు కానీ కొన్నిబస్సులు గంటలకొగంటలే ఆలస్యంగా వస్తున్నాయి.

తిరుపతి – విజయవాడ బస్సు మధ్యాహ్నం 11-45 కు నెల్లూరికి వచ్చేందని బోర్డుమీద వుంటుంది. కానీ ఆ బస్సు ఎప్పుడూ ఆ వేళకు రాదుసరికదా, ఒక్కోసారి 3 గంటలక్కూడా వేంచేస్తూంటుంది. ఇట్లాంటి ఉదాహరణలు ఎన్నయినా వేర్కొనవచ్చు

ఆర్. టి సి డిపోవద్దకాని, మద్రాసు బస్టాండువద్దకాని బస్సులాపకుండా, ప్రయాణం హోటల్వద్దనే ఎందుకు అవుతుందో వారో తెలియదు మద్రాసు బస్టాండువద్ద

—కొరవ 10 వ పేజీలో

మేము-మీరు

గోపీనాథ జయంతి

కావలి మిత్రమండలివారు జరిపించిన గోపీనాథుని వెంకయ్యశాస్త్రి జయంతి పైపు వ్యాఖ్య (జూన్ 11) సభావుగానేవుంది.

ఐతే ఇంద్రగంటి మానవల్లిశాస్త్రిగారి వ్యాసంగాన్ని సరిగా సమన్వయం చేసుకోలేదనిపిస్తుంది. ఆ ఉపన్యాసం గోపీనాథుని రామాయణంలోని రసవర్ణనవరకే పరిమితం. అటువంటప్పుడు దరిద్రను గూర్చి ప్రక్కన పెట్టనవడంలో తప్పేమీ లేదు. అసలు చరిత్ర విషయానికివస్తే, రామాయణం జగిందా లేదా? సీతకు రాముడేమవుతాడు?– అంటూ వితర్కించుకొంటూపోతే కాలమే కరగిపోతుంది. 'పట్టిని త్రవ్వితేకాదు రామాయణం దొరికేది; మనస్సును త్రవ్వితే'– అనడంలోనే వుంది అసలు చరిత్రతాను.

'ఒకపాత్ర వ్యాఖ్యానను పరిశీలించాలంటే పుత్రాలు మార్చాలా? ఏ వృత్తంలోనైనా రసవత్తరంగా చెప్పలేనివాడా కవి?'– అన్నమాటకు జవాబు 'గర్భం గీసుకోడాని కోకత్తి చెయ్యి నరకడానికొకత్తా?' అన్నట్లు లేదూ? గిరికను కాభోజిగాంలోనే కవి ఎందుకు ఏర్పించినట్లు? వీభత్సాన్ని ఆటవెలదిలో వర్ణించినట్లయితే ఎట్లా వుంటుందో వ్యాఖ్యాతలు కాస్త స్థితంగా ఆలోచించాలి

కావలి —వై కృష్ణయ్య

పల్లెలలో బైపాస్ రోడ్లు

పల్లెల్లో బైపాస్రోడ్డ నిర్మాణంగూర్చి 'కృష్ణచైతన్య' వ్యాసంకాబు (జనవాణి; జూన్ 11) లో తోటవల్లి గూడూరు బైపాస్రోడ్డు అవసరం అన్నారు. అది వాస్తవదృష్టితో అనినమాటకాదు. ఈ రోడ్డు ప్రస్తుతం వరిగొండ, తోటవల్లి గూడూరుమీదుగా పోతున్నది. గ్యాసాధికార్డ అలసతవల్లనో, జి. వ., పి.డబ్ల్యు డి. వారి అనాసక్తతవల్లనో ప్రస్తుతం వారాయణరెడ్డిపేట–కాతువల్లిరోడ్డును మాగ్రామవ్యక్తులు అందినంతవరకు ఆక్రమించుకొని ఇప్పు కట్టుకొనివున్నారు. అందుచేత గ్యామంలోందిపోయే ఈరోడ్డు దాదా ఇరుకుగా తయారైంది. ఈ ఆక్రమణలు తొలిగిస్తే రోడ్డు విశాలమవుతుంది.

—కొరవ 10 వ పేజీలో

కొత్తపార్టీ నిర్మాణం విరమించుకోవడమే సబబు!

ప్రపంచం అనేకవిధాల అస్థిమితంగా వున్నది. UNCTAD (ప్రపంచ సంస్థకు సంబంధించిన అంతర్జాతీయ వ్యాపార విచారణ సంస్థ) లో సంపన్న సీమలకు—వర్థమానదేశాలకు నడిచిన సంవాదం పూర్తికాలేదు. పిమ్మట, అలీన విధాన సీమల మంత్రుల సభలో (ముఖ్యుల సభ శ్రీలంకలో జరుగనున్నది, దానికిది ప్రాథమికమైన సమావేశం) వచ్చిన వివాదం పరిష్కారంకాలేదు

వర్థమానదేశాలు కోరినంత మేరకు సాయపడడానికి, కొన్ని సీమలు తప్ప, ఇతరమైనవి ఇష్టపడ లేదు. కొన్ని సందర్భాల మూలాన లీనంగావున్నా, అలీన దృక్పథంపట్ల, అలీనసీమల సమస్యలపట్ల సానుభూతి గలిగిన రాజ్యాలను కొన్నిటిని అలీనవిధాన సీమల రాజ్యకూటమి సమీపానికి రానియ్యవచ్చునా కూడదా అనే అంశం నిర్ధారణగా తేలలేదు.

ఇదిట్టా వుండగా అరబ్బీసీమ లెబనాన్‌లో అమెరికన్ రాయబారినీ, అతడి సహచరిణీ ఖూనీచేశారు. అసలే అక్కడ కల్లోలం అందులో ఈ హోరకలి. ఐతే లెబనాన్ జాతీయవాదుల—పాలస్తీనా విమోచనదళాల కలిసిన వామపక్ష కూటమి తక్షణమే ఆ హత్యలను ఖండించి, గస్తీ తిరిగిన దళసైనికునికి కనిపించిన అమెరికన్ల శవాలను అమెరికన్ దౌత్య కార్యాలయానికి అందజేశారు. ఇది ప్రశంసనీయం. అమెరికన్లు లెబనాన్‌లో మళ్ళీ శాంతి ఏర్పడడానికి తామిచ్చే తోడ్పాటుకు ఈ హత్యాకాండ భంగకరంకాదని అనడం కూడా ప్రశంసనీయమైన విషయం. ఇక, అక్కడ చేరిన అరబ్బీరాజ్యాల సమష్టి సమాధాన బలగం, దూకుడుగావచ్చిన సిరియా సేనలను పంపించివేసి, అగ్ర రాజ్యాల సంపూర్ణ సహకారంతో, లెబనాన్ జాతీయాభిమానం దెబ్బతినకుండావుండే మార్గాన, వామపక్షశక్తులు సంతృప్తిచెందే మార్గాన లెబనాన్‌లో శాంతి ఏర్పడితే అందరు ఆనందిస్తారు.

మనదేశంలో అస్థిమితం వచ్చిందన్న కారణాన అత్యవసర పరిస్థితి వచ్చింది. అదిపోయి సాధారణ పరిస్థితి వస్తుందన్న భావంతో కాబోలు, ఒక ప్రతిపక్షాన్ని సూత్నస్థాయిలో నిర్మాణం చేదామనే భావం కలిగింది. 'అత్యవసర పరిస్థితి' ఇంతలో రద్దుకాదని తెలిసిన తర్వాత ఆ ప్రయత్నం తత్కాలంగా విరమించుకోబడినది. ఈ నిర్ణయం సముచితమైనదిగానే వున్నట్లు తోస్తుంది.

* * *

ఈ ప్రపంచంలో గొప్ప మార్పును తెచ్చి, అగ్రరాజ్యాల détente సఖ్యభావాన్ని పెంచే మహత్తరమైన సంఘటన ఒకటి ఇటలీద్వారా జరగబోతున్నది.

త్వరలో ఆదేశంలో ఎన్నికలు జరగబోతున్నవి. అందులోని పార్టీల పరిస్థితి. దీర్ఘకాలం పరిపాలించిన క్రిశ్చియన్ డెమొక్రటిక్ పార్టీతో జనానికి విసుగు కలిగింది. స్థానిక సంస్థలలో మంచిసేవచేసి కమ్యూనిస్టుపార్టీ ప్రజలకు దగ్గరగా వచ్చింది. సోషలిస్టుపార్టీ ప్రజలలో పలుకుబడిగల పక్షం.

చుండి జగన్నాథం

క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీతో సమధానపడడానికి కమ్యూనిస్టుపార్టీ సిద్ధపడింది. కాని, ఇప్పుడు కమ్యూనిస్టులు, సోషలిస్టులు కలిసేటట్లున్నారు. ఎన్నికలైన తర్వాత ఒంటరిగా పరిపాలించే శక్తి క్ర-పార్టీకి వుండదు. ఇతర పార్టీలతో కలిసి పాలించక తప్పదు. అప్పుడు క్రి. డె. పార్టీ, సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ జాతీయ విమోచనవేదికగా సిద్ధమై దేశాన్ని పాలించవచ్చును. క్రి. డె. పార్టీ చాల మంచిపనులు చేసింది. దీర్ఘకాలమయ్యే సరికి చెడుగులు ఎక్కువైనవి. ఆర్థికంగా దేశానికి సంకటం కలిగింది. ఈ కష్టాలలో నుంచి దేశాన్ని గట్టెక్కించేమార్గం కావలెను. ఈ మార్గాన్ని పైవేదిక చూపించగల్గితే, ప్రజలు స్వాగతం పల్కుతారు

కమ్యూనిస్టులు రాజకేంద్రంలో స్థావరాన్ని పొందుతున్నారనేసరికి అమెరికన్లు ఆందోళన చెందినారు. పాశ్చాత్యులకూ అది ప్రాకింది. కాని, ఫ్రాన్సు 'భయం నాస్తి' అన్నది. అమెరికా సైతం తన వైఖర్యాన్ని బాగా సడలించింది.

రోమ్ (ఇటలీ రాజధాని)లో నాటోశాఖ ఒకటి, శిక్షణశిబిరం ఒకటి ముఖ్యమైనవి నెలకొనివున్నవి. పైగా ఆ వ్యూహాత్మక లోకి ఇటలీ ప్రతినిధిగా కమ్యూనిస్టు రావచ్చును. రానున్నా, ఇటలీ ప్రభుత్వం ఎర్రబారితే నాటో రహస్యాలు వైరివర్గానికి సులభంగా అందగలవు. రష్యా మిలిటరీ శక్తికి అడ్డుకట్టగా పశ్చిమయూరప్ రక్షణకై ఏర్పడింది నాటో రచన. అందువలన నాటో హితైషులకు భయం కలిగింది; కాని, క్రమేపీ ఆ భయం కరిగింది

నాటో కార్యవర్గ ఉపముఖ్యులలోని ఒక ఇటలీవాసి, పశ్చిమయూరప్ ఆర్థిక కూటమి (EEC) నడిపే ఒక సంఘసందాలకుడు ఇటలీ ఎన్నికలలో ఇటలీ అభ్యర్థులై కమ్యూనిస్టుపార్టీ అండదండలతో నిల్చడానికి సిద్ధపడినారు

ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ నాయకులను ఎన్నికలసభలలో ప్రజలు ప్రశ్నలు వేసినారు. ప్రశ్నలకు స్వాగతం పల్కుతూ నాయకులు తృప్తికరమైన సమాధానాలిచ్చినారు. 'జెకొస్లొవేకియాలో దూబ్‌చెక్ రాజ్యంపై దండయాత్ర సంగతేమిటి? రష్యా అనుయాయులంకాము, కమ్యూనిస్టులము, సమానులము, స్వదేశీయులము, స్వతంత్రులము అంటారుగదా, ఆ దండయాత్రను మీరెట్లా సహించారు?' అనేది ఆ ప్రశ్నలలో ఒకటి.

ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు బెర్లింగర్ స్వయంగా యిచ్చిన సమాధానం వినండి: 'అది మరొకదేశం, మరొకపార్టీ, అయినా ఆ సంఘటనపై మా అభిప్రాయాన్ని స్పష్టంగా తెల్పినాము. ఆ చర్య మాకు సమ్మతంకాదని తెల్పినాము.'

యూరప్ విషయమైన ప్రశ్నకూడా వేశారు. శ్రోతలు ఈ సమాధానందిన్నారు: 'వాషింగ్‌టన్ లేక మాస్కో — ఇందులో ఎవరి ఆధిపత్యం క్రిందకూ యూరప్ రాకూడదు. స్వతంత్రంగా, ప్రజాసంక్షేమపూర్వకంగా వుండే మార్గం అనుసరణీయం.'

—తరువాయి 9 వ పేజీలో

'ధరలు తగ్గించిన ఇందిరమ్మకు దణ్ణాలుచెప్పునాయనా!'

రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎస్. జనార్దనరెడ్డి పాదయాత్రకుడిగా బాగా మెరిగినట్లున్నాడు. ఎప్పుడూ కార్లలో తిరుగుతూ, పెద్దవాళ్ళతో మెలగుతుండేవారికి, కాలియాత్ర చేయడం, పేదవారి మధ్యకు పోవడం—ఈమార్పు మధురమైన అనుభూతినే కల్గిస్తుందేమో!

మే 9 తేది జనార్దనరెడ్డి ఎనిమిది గ్రామాలు పాదచారియై పర్యటించారు. పేదవారిలో ప్రధాని ఇందిరమ్మపేరు మ్రోగిపోతుండడంచూచి, ఆ సంగతి ఆమెకు నివేదించారు. మళ్లీ 18 తేది పదిహేను మైళ్ళు నడిచి పదిగ్రామాలు సందర్శించారు. ఈసారి పాదయాత్రతో పొలిటికల్ యాత్రను కూడా కలిపి స్వార్థం పరార్థం రెండూ సాధించారు. అయితే పాదయాత్ర పూర్తిచేసుకొని; ఆ పిమ్మట పొలిటికల్‌యాత్ర ప్రారంభించారు. మొత్తానికి జనార్దనరెడ్డి గూడూరు తాలూకా గ్రామాల్లో 'గ్లామర్ బాయ్' అయిపోయి నట్లుంది!

ఆరోజు ఆయన గొల్లపల్లి, ముత్తరాసిపాళెం, కొమ్మనేటూరు, చెముర్తి, రెడ్డిగుంట, తిరువెంగళాయపల్లె, కంద్రిగ, కండలి, తిప్పవరప్పాడు గ్రామాలు తిరిగాడు. ప్రతిగ్రామంలో ముందు ఆయన చూచింది హరిజన, అరుంధతీయవాడలే. గొల్లపల్లి యాదవులు పూలోసికి రమ్మంటే ముందు అరుంధతీయపాళెం చూడాలని పోయాడు. లేవలేని వృద్ధ హరిజనులు తనను చూడాలని చెప్పిపంపితే వారిపాకల లోకి పోయి వారిని పరామర్శించివచ్చాడు.

పార్లమెంటుసభ్యుడు శ్రీ జనార్దనరెడ్డి పాదయాత్రా విశేషాలు

కొమ్మనేటూరులో నేలకు వంగిపోయిన ఒక అరుంధతీయ శతవృద్ధ జనార్దనరెడ్డి వద్దకువచ్చి "ఇందిరమ్మకు మా దణ్ణాలు చెప్పు నాయనా" అంది. ఎందుకు దణ్ణాలు? అని జనార్దనరెడ్డి ప్రశ్నించాడు. ధరలన్నీ తగ్గించింది ఆమేగా అన్నది ఆ ముదుసలి మాతంగి సుబ్బమ్మ. గొల్లపల్లి అరుంధతీయులకు అమిత సంబరమైంది; ఇండ్ల స్థలాలు అరిగి అడగంగానే అధికార్లు వచ్చి విచారించుకొని పోయినారట. వారు తమ సంతోషాన్ని జనార్దనరెడ్డికి వెలిబుచ్చారు. తిప్పవరప్పాడు హరిజనవాడలో

—తరువాయి 9 వ పేజీలో



మ్యాషెటి ఆ కలుపు మొక్కలను పెరగకముందే చంపుతుంది

కలుపు మొక్కలవలన మీ వరిపైరు దిగుబడికి జరిగే హాని చాలవరకూ తగ్గిపోతుంది. తెగుళ్ళు కూడా తగ్గిపోతాయి మీ పొలంలో మీరు వేసే ఎరువుల సారం పూర్తిగా పైరుకు లభించేందుకు మ్యాషెటి తోడ్పడుతుంది. మీకు అధికమైన వరి దిగుబడి, అధిక లాభాలు లభిస్తాయి.

మ్యాషెటి

కలుపునాశక మందు Monsanto మాన్‌శాంటో

ఇది యూరియాతోనూ మరియు రేణువులుగా కూడా లభిస్తుంది.

మాన్‌శాంటో కెమికల్స్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లి.,
హెడ్ ఆఫీస్: చెర్‌ఫీల్డ్ హౌస్, 11, ప్రాట్ రోడ్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి 400 038.
బ్రాంచీలు: 3/8 అసఫ్‌అలీ రోడ్, న్యూఢిల్లీ 110 001.
19 రాజేంద్రనాథ్ ముఖర్జీ రోడ్, కలకత్తా 700 001.
810/811 లింగి చెట్టి స్ట్రీట్, మద్రాసు 600 001.

మాన్‌శాంటో— భారతీయ వ్యవసాయదారులకు సేవ చేస్తున్నవారు.

● మాన్‌శాంటో కంపెనీ వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్—వారి అనుమతితో మాన్‌శాంటో కెమికల్స్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారిచే ఉపయోగించబడుచున్నది.



కలుపు మొక్కలను చంపండి— పంట దిగుబడిని పెంచండి

శ్రీ భీమేశ్వర ప్రాచ్య కళాశాల

విద్యానగర్ - నెల్లూరుజిల్లా.

ఈ కళాశాలయందు ఎ విద్వాన్, బి. విద్వాన్ మరియు ఎంట్రన్సు తరగతులయందు చేరుటకు విద్యార్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 10 వ తరగతి ఉత్తీర్ణులైనవారుకాని, 10 వ తరగతి ఉత్తీర్ణులుకాక తెనుగునందు మాత్రము ఉత్తీర్ణులై మొత్తము 150 మార్కులు తగ్గనివారుగాని ఎంట్రన్సునందు చేరుటకర్హులు రూ 2 00 లు ప్రిన్సిపాలుగారికి యం. ఒ. ద్వారాగాని, లేదా వ్యక్తిగతముగాగాని చెల్లించి, దరఖాస్తులను పొందవచ్చును. విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక హాస్టలు వసతిసౌకర్యములు కలవు.

ఎస్. జనార్దనరెడ్డి - కరస్పాండెంటు.

అతి సామాన్య స్థితినుంచి అసమాన్య స్థాయికి ఎదిగిన

రాజమంత్ర ప్రవీణ

పల్లె చెంచల్ రావు

కొందరి జీవిత పరమపద సోపాన పటాలలో అన్నీ నిచ్చెనలే, అంతా ఆరో హణమే! వారి జీవనయానం మొదలైన తర్వాత ఇక ఎక్కడా ఆగడం, వెను దిరగడం, నిశ్చలంగా నిలబడడం అంటూ వుండదు. ఒక్కోమెట్టూ ఎక్కుతూ, ఒక్కో మజిలీ దాటుతూ సాగిపోవడమే! పోతూ పోతూ దారివెంట అక్కడక్కడా ఒక్కో దీపం వెలిగించి వెళ్తారు. అటువంటివాళ్లు వారి జీవితాలకు మాత్రమే కాదు; సమకాలీన సమాజానికీ, వారి పుట్టిన గడ్డకు కూడా వెలుగునిస్తాయి.

పల్లె చెంచల్‌రావు జీవితం అట్లాంటిది. అతి సామాన్యస్థితినుంచి అసమాన్యస్థాయికి ఎదిగినవాడాయన. ఒక సాదా గుమాస్తా కొడుకెక్కడా, 'కంపానియన్ ఆఫ్ ది ఇండియన్ ఎంపైర్' అనే ఆనాటి అత్యున్నత బిరుదగౌరవం ఎక్కడ? సంప్రదాయానికి మూలాధారాలకు నెలవైన పుట్టినిల్లెక్కడా, ఓ కులాంతర వివాహంతో సంఘసంస్కరణ సరసన చేరి తాంబూలం తీసుకొనే దీక్షాదక్షత్వం, సంస్కరణాభిలాష ఎక్కడ? అయినా దొంగ ఉజ్జ్వలమైన జీవితం; చరిత్రలో సముచితస్థానాన్ని పొందిన సమగ్ర జీవితం.

చెంచలరావు 1832 సెప్టెంబరు 28వ తేదీన జననమందారు. ఆయన తండ్రి వెంకోబరావు నెల్లూరు తాలూకాఫీసులో గుమాస్తాగా పనిచేస్తుండేవారు. చెంచలరావుకు ఆరునెలలైనా నిండకముందే వెంకోబరావు అకస్మాత్తుగా మరణించారు. అప్పటికాయన వయస్సు పాతికేళ్ళు! చెంచలరావు తల్లి హనుమాయమ్మ పుట్టెడు శోకంతో పుట్టినిల్లు చేరింది – పొత్తిళ్ళలోని బిడ్డతో. ఆమె తండ్రి జబురు ఆనందరావు– నెల్లూరు తాసిల్దారుగా పనిచేసినవారు. చెంచలరావు పోషణభారం ఆయన స్వీకరించి శ్రద్ధగా చదువు సంధ్యలు చెప్పించారు. త్రోవగుంట నరసయ్య అనే ఆయనవద్ద నాలుగేళ్ళు తెలుగు చెప్పించి; తర్వాత తానే స్వయంగా తెలుగు, ఇంగ్లీషు నేర్పించారు.

> **కొందరు నెల్లూరి గొప్పవారు**
>
> ★
>
> మూలం :
>
> **స్వర్గీయ ఒంగోలు వెంకటరంగయ్య**
>
> అనుసరణ :
>
> **గోపాలకృష్ణ**

చెంచలరావుకు పన్నెండేళ్లు వచ్చాయి; ఉపనయనం జరిగింది. తర్వాత కొంత కాలానికి తాతగారు పరమపదించారు. అప్పట్లో చెంచలరావు మేనమామ జబురు వెంకటనరసువంతులు తోచేరు తాలూకా (ఇప్పటి రాపూరు తాలూకా) శిరస్తదారుగా వుండేవారు. చెంచలరావు ఆయనవద్దకు చేరి అక్కడే వీధి బడిలో చదువుకొంటూ, ఆయన కుమార్తెను పెళ్ళి చేసుకున్నాడు.

చెంచలరావుకు ఇంగ్లీషు నేర్చుకోవాలని కోరిక. అందుకోసం నెల్లూరుపట్టి, పిన తల్లి యింటవుంటూ, నెల్లూరు జడ్జి వాకర్ పెట్టించిన ఇంగ్లీషుబడిలో చేరాడు. కొంత కాలానికా బడి మూతపడింది. డాక్టర్ కూపర్ అనే ఆయన పెట్టించివుండిన మరొకబడిలో చేరి శ్రద్ధగా చదువుకొన్నాడు. చెంచలరావు ఆయన బుద్ధి కుశలతను, ప్రవర్తనను పాఠశాలాధికారులు మెచ్చి, బడికి మానిటర్‌గా నియమించారు. అప్పట్లో మానిటరుకు జీతంకూడా యిచ్చేవారు. మొదట్లో చెంచలరావుకు రు 3 లు యిస్తుండేవారు; అది క్రమంగా రు 9 ల వరకు పెరిగింది.

చెంచలరావుకు చిన్నప్పుడే మణి మంత్రౌషధ సిద్ధులన్నా, గోసాయిక్రియలు,

—కొరవ 8 వ పేజీలో

సాహసంతో దేశం తిరిగి ముందడుగు

1975-76

గ్రామాలలో క్రొత్త జీవితం

★ అరుస్నర మిలియన్‌లకు పైగా ఇండ్లస్థలాలు కేటాయించారు. వీటిలో 368,000 వి అభివృద్ధిపరిచారు. 246,000 ఇండ్ల నిర్మాణం పూర్తయింది.

★ రమారమి 47,000 మంది ఊడిగం చేసేవారు విముక్తులయ్యారు.

★ భూపరిమితి చట్టాలవల్ల 1,667,000 ఎకరాల మిగులుభూమి లభించింది. దీనిలో 424,000 ఎకరాలని ఇంతవరకు కేటాయించారు. లాభం పొందినవారు రమారమి 180,000 మంది.

★ పందొమ్మిది గ్రామ ప్రాంతాల బ్యాంకులు ఏర్పాటయ్యాయి. 1976-77లో మరో 50 ఏర్పాటుచేస్తారు. సహకార పరపతి సంస్థలు పటిష్ఠమయ్యాయి.

Ref. No. 8/30=76 DR. DAVP 76/88

మంచినిమ్మ

తెగుళ్లు-నివారణ

[మంచినిమ్మ సాగుకు సంబంధించిన వివరాలను గతవారం చదివారు. నిమ్మకు సాధారణంగా తగిలే తెగుళ్ళు, వాటిని నివారించే ఉపాయాలు ఈ వారం యిస్తున్నాము. సం॥]

ఆకుముడత

లేత ఆకులోని భాగములను తిని వేయును. అట్లు తినిన ఆకు లేత పసుపు రంగుగామారి ఆకు ముడతలుపడి ఆకు పైపొరపై నిగనిగ మెరుస్తూ వుండును. తుదకు ఆకు ఎండి రాలిపోవును.

నివారణ: ప్యారాథియాన్ 50% ఇ. సి. 600 మి. లీ. గాని లేక మలాథియాన్ 5% ఇ. సి 1000 మి. లీ. గాని లేక సుమథియాన్ 100 ఇ. సి. 200 మి లీ గాని లేక లిండెన్ 6.5 శాతముపొడి 4 కిలోలు 300 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయవలెను.

ఆకు తిను పురుగు: లేతఆకులను విపరీతముగా తినును. నివారణ: డి. డి. టి. 50 శాతంపొడి 4 కిలోలుగాని లేక ఎండ్రిన్ 20% ఇ. సి. 900 మి. లీ. గాని లేక ఎన్‌డోసల్ఫాన్ 35% 900 మి లీ. గాని 300 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయవలయును

పేను: పొలుసు పురుగులు

లేత ఆకులనుండి రసమునుపీల్చి ఆకును ముడుచుకొనునట్లు చేయును. తరువాత ఎండి రాలిపోవును. కాయలు రంగుమారునట్లుచేయును. పూతపై రసం పీల్చుటవలన పూత రాలిపోవును.

నివారణ: మలాథియాన్ 50% ఇ. సి. 1000 మి లీ. గాని లేక పేరథియాన్ 50% ఇ. సి. 600 మి. లీ. గాని 300 లీటర్ల నీటిలోకలిపి పిచికారి చేయవలెను.

బొబ్బర

నిర్దుష్టమయిన ఆకారములేని గోధుమ వర్ణము కలిగిన బొబ్బరలు ఆకులమీదను కొమ్మలమీదను కాయలమీదను వచ్చును. ఆకులు, కాయలయిన రాలిపోవును. ఒక వేళ కాయలు రాలకున్నను కాయవిలువ తగ్గిపోవును.

నివారణ: పైబబ్బు కనబడిన భాగములను ఏరి కాల్చివేయవలెను. వర్షాకాలంలో బ్లైటాక్స్ ఒకకిలోగాని లేక కొల్లాయిడల్‌సల్ఫరు రెండుకిలోలుగాని ఆరోఫ డోసాల్‌గాని లేక అగ్రిమైసిన్ 100. 30 గ్రా. గాని స్ప్రే చేయవలెను.

బంకకారుట

భూమికి కొంచెము పైనగాని భూమిలో గాని చెట్టుమొదలుపై ఈజబ్బు కనబడును. కొమ్మపై పగుళ్లు ఏర్పడి లోపలినుండి బంక కారుచుండును.

నివారణ: చెట్టుమొదలుకు మట్టివేసి నీరు తగులకుండా చూడవలెను జబ్బుతగిలిన భాగములు బెరడును కత్తితో తీయవలయును. బ్లైటాక్సును బురదగా కలిపి తీసివేసిన భాగములకు పూయవలెను. విపరీతముగావున్న ప్రాంతము జబ్బుకు తట్టుకొనువటువంటి అంటుమొక్కలను ఎన్ను

> **శ్రీ ఆర్. పద్మనాభన్**
>
> (జిల్లా సస్యరక్షణాధికారి)

కొనవలెను. భూమిలో ఒకపాలు మైలుతుత్తము రెండుపాలులు సున్నము 20 పాలులు యిసుక కలిపిన పాకిని దళ్లవలెను. చెట్టుమొదలుకు నేరుకు నీరు తగులకుండా చూడవలెను అరోఫంటిన్ సాల్యగాని అగ్రిమైసిన్ 100 గాని పిచికారి చేయవలెను.

పండురోగము

భూమిలోని పెద్దపెద్ద వేరడు కుళ్ళిపోవును ఆకులపై ఈ రోగమునర్పిన పసుపురంగు తిరిగి రాలిపోవును చెట్టు జబ్బుతో వున్నట్లు అగపడును. క్రమేణా ఎండిపోవును.

నివారణ: జబ్బు తగిలిన లేక కుళ్ళిన వ్రేళ్ళను నరికివేయవలెను బోర్డోపేస్టుగాని, బురదగా కలిపిన బ్లైటాక్సుగాని నరికిన భాగములకు పూయవలెను. పచ్చిరొట్ట ఎరువు వేసి భూమిలో బాగుగా గాలి ఆడునట్లు చూడవలెను భూమిలోని తేమ అరకుండునట్లు భూమిపై చెత్తవేయవలెను.

నెల్లూరు జిల్లా అఫిషియల్ రశీవరు కోర్టులో

నెల్లూరుసబ్‌కోర్టు ఐ. పి నెం. 22/65 ర.

లింగారెడ్డి వెంకటరెడ్డి–తండ్రి పోలారెడ్డి వాకాడు, గూడూరుతా॥ –ఇన్సాల్వెంటు.

పై నెంబరు ఇన్సాల్వెంటు తాలూకు, వాకాడు, నెల్లిపూడి, దుర్గవరం గ్రామములలో వుండుకున్న భూములను 1386 ఫసలీకిగాను కౌలుయీలము 30-6-76 తేదిన వాకాడులో మధ్యాహ్నం 12 గం॥లకు మొదలుకొని బహిరంగంగా జరుపబడును. కావున పాటదారులు హాజరై పాట పాడుకొనవచ్చును. పాటషరతులు ఈ ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

—డి. రంగపతిరావు, అఫిషియల్ రశీవరు.

వై. ఆర్. జూనియర్ కళాశాల

విడవలూరు - నెల్లూరుజిల్లా,

తే 21-6-76 ది నుండి కళాశాల పునఃప్రారంభమగును. ఈ క్రింద తెలిపిన గ్రూపులలో శిక్షణ ఇవ్వబడును.

(a) సి. ఇ. సి. (b) బై. పి. సి. (c) హెచ్. ఇ. సి. (d) ఎం. పి. సి.

పై కోర్సులలో ప్రవేశముకోరు అర్హతగల విద్యార్థులు అడ్మిషన్ ఫారములను కాలేజినుండి నేరుగాగాని పోస్టుద్వారాగాని మూడురూపాయలు చెల్లించి పొందవచ్చును ఎన్నికచేయబడిన విద్యార్థులపేర్లు కాలేజి నోటీసు బోర్డునందు ప్రకటించబడును.

గమనిక : విద్యార్థులకు హాస్టలు వసతిగలదు. అర్హతనుబట్టి ఫీజు కన్సెషన్, స్కాలర్‌షిప్పు ఇవ్వబడును క్రమశిక్షణ, ట్యుటోరియల్ అంశములపై ప్రత్యేకశ్రద్ధ గైకొనబడును

సెక్రెటరి అండ్ కరస్పాండెంటు.

నెల్లూరు గుబ్బుళ్ళు

విలేఖకుడు

గోపాలరావు ఎక్స్‌ప్రెస్

ఆం. ప్ర. హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే 29 తేదీ ఉదయం వచ్చి సాయంత్రం వెళ్తారు. ఆయనిప్పుడు గ్రంథాలయ విచారణ సంఘాధ్యక్షుడు. ఆ పనిమీదనే ఈ రాక.

ఇంటర్‌లో ఫస్టు

వి. ఆర్. కాలేజి విద్యార్థులు ఎ. వెంకట శివపండరీనాథ్, ఎం. విజయరామకృష్ణ స్వామి ఇంటర్మీడియెట్ పరీక్షల్లో జిల్లా ప్రథములుగా వచ్చారు. వారిద్దరికీ 574 మార్కులు వచ్చాయి. రాష్ట్రంలో వీరిది ఎనిమిదవ స్థానం.

పండరీనాథ్ ఎల్. ఐ. సి. ఉద్యోగి శ్రీ ఎ. వి. పద్మనాభయ్య కుమారుడు. రామకృష్ణయ్య పొగతోట పోస్టుమాస్టరు శ్రీ ఎం. గోపాలయ్య పుత్రుడు.

ఈ చిరంజీవులకు మా అభినందనలు.

డాక్టరు అప్పుల నరసమ్మ

పాతడాక్టర్లు ఒకరొకరూ నెల్లూరువిడిచి పోతున్నారు. డాక్టరు సి. రామయ్యంగార్, డాక్టర్ రాజగోపాలాచారి గారలు యిదివరలో నెల్లూరుకు సెలవుతీసుకున్నారు. ఇప్పుడు డాక్టర్ ఎస్. అప్పుల నరసమ్మ కూడా మద్రాసు చేరుకుంది.

అప్పులనరసమ్మ గారిది నెల్లూరుకాదు; అయినా ఆమె వైద్యసేవంతా పూర్తిగా నెల్లూరులో గడచింది; నెల్లూరును ప్రేమించింది; నెల్లూరీయులకు ఆప్తబంధువైంది; నెల్లూరే తన స్వస్థానమనుకున్నది. కాని అనారోగ్యం ఆమెను నెల్లూరు విడిచేట్టు చేసింది. ఎంతో బాధతో, కన్నీటితో 1 తేది నెల్లూరుకు వీడ్కోలు చెప్పింది.

అప్పుల నరసమ్మ నర్సింగ్ హోం తా జూబిలీ హాస్పటల్‌లోనే గడచింది. ఊరకే గడపడంకాదు; ఎంతో ఆదర్శంగా గడచింది. ప్రేమ, దయ, జాలి, నిజాయితీలతో కూడిన సేవతో ఆమె అందరి హృదయాలను చూరగొన్నది; పరిచయస్తులందరికీ ఆప్తురాలైంది. నలభై ఏళ్ళ డాక్టరు జీవితం తర్వాత ఆమెకు మిగిలింది రూ 170ల పెన్షను మాత్రమే! ఇదే చెప్పకచెప్తుంది ఆమె సేవాజీవితం ఎంత నిష్కళంకమైందనేది

నెల్లూరు ఆమెకు ఎంతో ఋణపడివుంది. ఆమెను నెల్లూరు ఎప్పుడూ జ్ఞాపకం వుంచుకొంటుంది

లంకెబిందెల ముఠా-జనం దెబ్బకొకడు తా!

లంకెబిందెల - దొంగల ముఠా-జనంతో యుద్ధం చేయడం - ముఠా నాయకుడే జనందెబ్బకు 'తా' మనడం - ఇదంతా ఏ జానపద చిత్రం యిలాగా కథగానో వుందనుకుంటారేమో, యథార్థంగా జరిగిన సంఘటనే ఇది!

కోవూరు తాలూకా రామతీర్థానికి 3 మైళ్ళలో పొన్నపూడి, పట్టపుపాలెం నడుమ వున్న పోతరాజు గుడిలో విగ్రహం క్రింద లంకెబిందెలు గలగలలాడుతున్నాయట; వాటిని అలాగ్గా దోచుకోవాలని నెల్లూరు ముఠా ఒకటి నెలరోజులుగా ప్రయత్నిస్తూ, రెండుమూడుసార్లు వెళ్ళి వచ్చింది. ఆ ముఠాకు కపాడిపాళెంవాసి కె. రామకృష్ణ (45) నాయకుడట. అతడు 19 తేది రాత్రి కార్లో 10 మందితో, గడ్డపారలు గొడ్డళ్ళు వగైరా సామగ్రితో పట్టపుదిశగా దోపిడీకి వెళ్ళాడు. అర్ధరాత్రి సమయంలో పోతరాజుకొక కొబ్బరికాయకొట్టి త్రవ్వకం ప్రారంభించారు.

ఆరాత్రి పట్టపుపాలెంలో బుర్రకథ జరుగుతుండటంతో రెండూళ్ళజనం అక్కడ చేరివున్నారట. అంతలో వారిలో ఒకడికెట్లాగో ఈదొంగలముఠా అలికిడి తెలిసినట్లుంది. పూనకం వచ్చిందని, పోతరాజు వాలి తనను దోచుకుంటున్నారని చెప్పాడని అంటారు. పూనకం గీనకం ఏమోకాని, జనంమాత్రం అరచుకుంటూ గగ్గోలుగా దేవాలయంవద్దకు వెళ్ళేసరికి దొంగలముఠా కాలికి బుద్ధిచెప్పింది. జనం తరుముకోగా ముఠానాయకుడు రామకృష్ణ, పూనేపల్లి సుబ్బయ్య అనే మరొకడు దొరికిపోయారు. చిన్నసైజు యుద్ధం జరిగింది. అందులో రామకృష్ణ హతుడయ్యాడు; సుబ్బయ్య గాయాల్తో ఆస్పత్రి పాలయ్యాడు.

చిత్రమేమిటంటే-హతుల పక్షంగా ఏ రిపోర్టూ లేదు. ఆ పట్టపువాళ్ళే తమ గ్రామదేవతను, తమ ప్రాణాలను రక్షించుకొనడానికి కొట్టామని, ఒకడు చచ్చాడని రిపోర్టిచ్చారు. దొంగలముఠాలో మరొక్కడు పోలీసుకు దొరికాడట; మిగతావారు పరారీలో వున్నారట. ఇంతదాకా అరెస్టులు జరగలేదు.

వి. ఆర్. హైస్కూలు క్రొత్త హెడ్మాస్టరు

వి. ఆర్ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ జి. గోవిందయ్య రిటైరయ్యారు. ఆయన స్థానంలో శ్రీ ఏ. మునెయ్య 14 తేది ప్రధానోపాధ్యాయునిగా నియమింపబడ్డారు. మునెయ్య హెడ్మాస్టరుగా మునుపు ముప్పయ్యేళ్ళక్రితం డ్రాయింగ్ టీచరుగాచేరి బి. ఏ., బి. ఇడి. పాసై స్వశక్తితో వృద్ధికి వచ్చాడు. చాలా మెతక మనిషి: అనుభవ గల్గినవాడు.

మరొక విశేషం-వి. ఆర్. హైస్కూలు శతవార్షికోత్సవం ఆగష్టులో జరపడానికి కమిటీవారు సన్నాహాలు చేస్తున్నారట. ఎవా ళ్ళకెవాళ్ళ !

భార్యను చంపినందుకు యావజ్జీవ శిక్ష

సంతపేటవాసి ఎనిని సుబ్బారావు ఫిబ్రవరి 24 తేది తన భార్య కోటేశ్వరమ్మను హత్యచేశాడన్న నేరాన్ని జిల్లాజడ్జి శ్రీ టి. ఎల్. ఎన్. రెడ్డి విచారించి, ముద్దాయికి యావజ్జీవశిక్ష విధిస్తూ తీర్పుయిచ్చారు.

సుబ్బారావుకు కోటేశ్వరమ్మకు సంవత్సరం క్రితం పెళ్ళి అయిందని; అతడామె శీలాన్ని శంకించినాడని; మండపాల వీధిలో పుట్టింటవున్న ఆమెను పిల్చుకొనివెళ్తూ దారిలో హత్యచేశాడని ప్రాసిక్యూషన్ తరఫున పి.పి. శ్రీ సి. రామకృష్ణ వాదించారు. ముద్దాయి పక్షంగా ప్రభుత్వ నియమిత న్యాయవాది శ్రీ కె. నారాయణరావు వాదించారు

మరొక యావజ్జీవశిక్ష

కో ఆపరేటివ్ బ్యాంకు ఎదాళం వున్న లయన్సర్కల్ బస్సు షెల్టరులో నవంబరు 13 తేది తెల్లవారి కల్లూరి రమణయ్య అనే చెప్పులకుట్టేవాణ్ణి, అతని కొడుకును, కూతుర్ని మేగా ఏనయ్య అనే నెల్లూరీయుడు కాల్చిచంపినాడన్న నేరాన్ని జిల్లాజడ్జి శ్రీ టి. ఎల్. ఎన్. రెడ్డి విచారించి, అతనికి యావజ్జీవశిక్ష విధించారు.

హతుని భార్యకు ఏనయ్యకు పూర్వ సహవాసం వుండేదట. వాళ్ళకేవో స్పర్థలొచ్చాయట. ఆక్రోధంతో ఆమెను చంపాలని, బస్సుషెల్టరుక్రింద నిద్రిస్తున్న ఆ కుటుంబంమీద కిరసనాయిలుపోసి నిప్పంటించాడట. ఆమె మాత్రం బ్రతికింది; మిగతావారు పోయారు.

ప్రాసిక్యూషన్ పక్షాన పి. పి. శ్రీ సి. రామకృష్ణ, ముద్దాయికి ప్రభుత్వ నియమిత న్యాయవాది శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి వాదించారు.

బడా స్మగ్లరు దొరికాడు!

మద్రాసుకు చెందిన వి. లక్ష్మణరావు అనే బడా స్మగ్లరు 18 తేది గూడూరులో అరెస్టయ్యాడు. అతడు చాలాకాలంగా మద్రాసుగా లవంగాలు దొంగరవాణా చేస్తున్నాడట. మూడేళ్ళక్రితం తమిళనాడులో అరెస్టయ్యాడట. బెయిల్‌మీద విడుదలై, తప్పించుకు తిరుగుతున్నాడట! ఆ మనుడు కడకు గూడూరులో తేలాడు

లయన్స్‌క్లబ్-గూడూరు

డ్రా తేది మార్పు

గూడూరు లయన్స్ క్లబ్- పేదవాళ్ళ కొరకు నిర్వహించుచున్న రాఫిల్ ఈనెల 20 తేదికి బదులు జూలై నెల 14 వ తేది సాయంత్రం 7 గంటలకు గూడూరు మహిళామండలి ఆవరణములో "నా" అనగా గమనించగోరెదము. అనివార్య కారణాలవల్ల ముందుగా తెలియజేయుచున్నాము

—[illegible]

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హెడ్ ఆఫీసు, 239, బాక్‌బె రిక్లమేషన్,

నారిమన్ పాయింటు, బొంబాయి- 400 021

25-6-76 శుక్రవారం ఉదయం 10 గం.

మా నూతన బ్రాంచిని

నార్త రాజుపాళెంలో

ప్రారంభించుటకు

గౌ॥ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు

(ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్)

దయతో అంగీకరించినారు

—కాన రావల్సిందిగా విన్నపము ప్రార్థన.—

జి. యస్. రావు
రీజనల్ మేనేజర్.

టి. కె. గోపాలన్
డెప్యూటీ జనరల్ మేనేజర్

అప్పిచ్చువాడు, వైద్యుడు...!

వైద్యుడులేనివూళ్లో వుండవద్దని సుమతీశతకం చెప్తోంది. నాటువైద్యులు గ్రామాల్లో కొలలుగా వున్నారు. కాని వారిమీద ఆధారపడి, జయాపజయాలకు దేవుడిమీద బాధ్యతవేసి కూచునేరోజులు పోయాయిగదా!

ఇప్పుడు ప్రతిగ్రామంలో శాస్త్రీయపద్ధతుల్లో వైద్యసౌకర్యాలు కావాలి. అదీ మన లక్ష్యం. మన రాష్ట్రప్రభుత్వం గ్రామీణప్రజలకు వైద్యసౌకర్యాన్ని కల్పించేందుకు ఈయేడు రూ. 105 లక్షలు కేటాయించింది

మామూలుగా ఆరోగ్య కార్యక్రమంక్రింద చేసేకేటాయింపును రూ. 25 లక్షలనుండి రూ. 100 లక్షలకు పెంచారు.

తాలూకాలో కొత్తఆస్పత్రులు తెరుస్తారు. ఇప్పుడు పనిచేస్తున్నవాటిలో అదనంగా అవసరమయ్యే వైద్య పరికరాలు సమకూరుస్తారు.

ఏవ్యాధి ముంచుకొచ్చినా గాభరాపడి పట్టణాలకు పరుగెత్తే అవసరం యికవుండదు. వైద్య సౌకర్యాలులేని గ్రామాల్లో ఆలోపతి ఆయుర్వేదం తదితర భారతీయ వైద్య విధానాలకుచెందిన గౌరవ వైద్యులను రిక్రూట్‌చేయుటకు రూ. 8 లక్షలు కేటాయించారు.

ప్రభుత్వపరంగా ఎంతవ్యయంచేసినా, అన్నితరహాల వైద్యులు సహకరిస్తే "ఈ వైద్య విప్లవం" సంపూర్ణం అవుతుంది.

సమాచార పౌరసంబంధ శాఖ, హైదరాబాదు

DIP 2/76

శ్రీ సర్వోదయ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల, నెల్లూరు.

ఈ కళాశాలలో డిగ్రీతరగతులు 2-7-76 నుండి పునఃప్రారంభమగును. ఈ క్రింది సబ్జక్టులలో డిగ్రీతరగతులకు అడ్మిషనుకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

డిగ్రీ కోర్సులు : (సంవత్సరవారీ పరీక్షల పథకము)

1. బి. యస్‌సి. (తెలుగు మీడియం) (ఎ) బాటని, జువాలజీ, కెమిస్ట్రీ (బి) మాథమేటిక్స్, ఫిజిక్స్; కెమిస్ట్రీ
2. బి. ఎ. (తెలుగు మీడియం) హిస్టరి; ఎకనామిక్స్, పొలిటిక్స్
3. బి. కాం. (తెలుగు అండ్ ఇంగ్లీషుమీడియంలు)

ప్రిన్సిపాల్.



నెల్లూర్లో 21-6-76 తేదిన నవభారత్ టొబాకో కంపెనీవారి నాలుగు రకాల సిగరెట్లను, హోల్ సేల్ డీలర్లయిన N. S. R. & Co. వారికి శ్రీ సి. సి. సుబ్బరాయుడుగారిద్వారా విడుదలచేసిన సందర్భంలో నవభారత్ కంపెనీ మార్కెటింగ్ మేనేజరు శ్రీ బి. ఆర్. మెహతా తదితరులు.

అందరినీ ఆకర్షిస్తూ విజయయాత్ర సాగిస్తున్న

జ్యోతి

జూన్ 25 నుంచి
నెల్లూరు- శ్రీ వెంకటేశ్వర టాకీస్‌లో

ప్రదర్శింపబడుచున్నది.



మురళీమోహన్, జయసుధ, జయలక్ష్మి, గుమ్మడి, సత్యనారాయణ.
రావు గోపాలరావు, ఛాయాదేవి, గిరిబాబు, వగైరా మేటినటీనటులు.

దర్శకత్వం : కె. రాఘవేంద్రరావు విడుదల : విక్రమ్ ఫిలింస్ (నెల్లూరు)

పట్టభద్రుల ఎన్నిక

(మొదటిపేజీకొరవ)

న్నాడు. రంగారెడ్డిగారికి సంబంధించిన పరిస్థితి ఇది.

ఈవారంలో బెజవాడ పాపిరెడ్డిగారు ప్రచార రంగంలో దిగినట్లున్నారు. –ఈశ్వరరెడ్డిగారికి అనుకూలంగా! అయితే కడప లో గానరమంటే శాస్త్రానికి చేయరమేగదా! తిరుపతికి పోయారట; కాలా తీతమైందని జనాలు వచ్చిందట. రెండవ ఓటన్నా యివ్వండి అని అడిగినాడంటారు! నెల్లూరుజిల్లాలో కూడా ఆయన పెద్దగా తిరుగుతున్నట్లులేదు. ఆయన సోదరుడు దశరథరామరెడ్డిగారే ప్రథమంలో సంజీవరెడ్డితో తిరిగాడు. కొడూరు శ్రీనివాసులరెడ్డి సంజీవరెడ్డికి గట్టిగా పనిచేస్తున్నాడు. కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డి సంజీవరెడ్డికే 'కమిట్' అయివున్నాడు. కలికి యానాదిరెడ్డి సంజీవరెడ్డికే పనిచేస్తున్నాడు. ఈవిధంగాచూస్తే పాపిరెడ్డిగా రొక్కరే మిగిలేట్లున్నారు. అసలు పాపిరెడ్డిగారు యిప్పటివరకు పూనుకుండి ఇవ్వకపోవడంకు దిగారో వదిలిఅలుల కారణాలు అన్వేషిస్తున్నారు. బహుశా సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అభ్యర్థికాబట్టి, తాను ముఖ్యమంత్రికి వ్యతిరేకినని రుజువుచేసుకోడానికి చివరిక్షణంలో వచ్చారేమోనని వారివూహ. ఈ విషయంలో మాకెట్టాంటి వూహాలూ లేవు!

నల్లపరెడ్డివారి పాత్ర ఏమిటో అర్థం కావడంలేదు. వారు సంజీవరెడ్డికి చేస్తారని, చేస్తున్నారనిఅంతాఅనుకునేమాట. శ్రీనివాసులురెడ్డిగారుహైదరాబాదులోమకాంపెట్టారట; ఇక్కడ ఆయన అనుచరులుమాత్రం ఈశ్వరరెడ్డికి చేస్తున్నారని నమ్మకమైన వార్త. శ్రీనివాసులురెడ్డిగారి ఆదేశంలేకుండా వాళ్ళెందుకు చేస్తారు? శ్రీనివాసులురెడ్డి పాపిరెడ్డిగారి సహాదరుడు; ఈ ఎన్నికలో ఆయన వైఖరి అందుకు అనుగుణంగానే వుంది! ఎ. సి. మాత్రం ఎలక్షన్ ప్రచారానికి కారులో తిరుగుతుండడం కనపడుతున్నది. సంజీవరెడ్డికి అనుకూలంగానని లెక్క. స్వస్థానంలో ఈ నుయ్యా యిలందరూ ఒకరికి చేస్తుండగా, శ్రీనివాసులురెడ్డిగారు ఆపేవుండగా, ఒక్క చంద్రశేఖరరెడ్డిమాత్రం యింకోవిధంగా చేయడం సాధ్యమా? సాధ్యమేనేమో! కాదని మన మెట్లా చెప్పడం?

ఈశ్వరరెడ్డిగారికి తిరుపతిలో కూడా ముందున్న అనుకూలత తగ్గిందని విషయజ్ఞులంటున్నారు. ఆయనకు పనిచేస్తున్న వారిలో కొందరు సర్దుకున్నారనికూడా చెప్తున్నారు. నెల్లూరుజిల్లాలో సంజీవరెడ్డి వ్యతిరేక జనసంఘీభావ ఓట్లు పంచుకునే మధ్యలో ఈశ్వరరెడ్డిగారు ఒకరుగా పోటీలో వుంటేనే స్వతంత్రంగా ఎక్కువ ఓట్లు పడదానికి వీలేమోననిపిస్తుంది. ఏమైనా ఈశ్వరరెడ్డిగారు ఓట్ల క్రమంలో పైనుండి క్రిందినుండి మూడవ అభ్యర్థిగా వుండవచ్చునంటారు.

కేంద్రమంత్రి రఘునాథరెడ్డిగారు చెప్పినా, ఎవరు చెప్పినా శ్రీ ఎం. వర్కాళ్ళ రామరెడ్డి నిద్రా చేసుకోలేదు. ఆయన నిర్ణయం తప్పని ఎవ్వరూ అనలేరు. అయితే దానిల్లా జలీకుంగా కనకు అప్పునుకున్నారుకూడా దూరంగా తప్పుకున్నారు; ఆయన ఏనాడే అయినాడు. వేసి వుపసంహరించుకున్నాడనే పెద్దపేరు తెచ్చుకోవడంకంటె, గెలిపో ఓడమో పోటీ చేయడమే మంచిదిగదా!

మాధవరెడ్డిగారి విషయం ఏమి చెప్పకుందాం? వెంకటలక్ష్మమ్మ నెగటివ్ ప్రచారం 'నెగటివ్' ఫలితాన్నే యిస్తున్నదంటారు. మాధవరెడ్డి మంచివాడు, విద్యావంతుడు మీ ఓటివ్వండి అని అడగడం బాగుంటుంది. కుటుంబ గొడవలు పట్టభద్రులకెందుకు? ఆ బంధుత్వాలు, సంబంధాలు వారికేంతెలుసు? వారికేం అవసరం? గెలవడానికికాదు, పట్టుదలకు పంతానికి వచ్చిన అభ్యర్థిత్వం మాధవరెడ్డిది. అందువల్ల ఫలితంలోకూడా ఐదవవాడే, ఆఖరువాడే అవుతాడు!

— —

(మొదటిపేజీకొరవ)

రామచంద్రారెడ్డికి మా అభినందనలు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ముందుగానే జాగ్రత్తపడుతున్నాడు. గూడూరు రిజర్వుడు స్థానమైంది; వలసపోతే తప్ప ఈసారి ఎం. ఎల్. ఎ అయ్యే అవకాశం లేదు అందువల్ల ఇప్పుడే ఎం. ఎల్. సి. ఎన్నికకు హైదరాబాదులో తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. స్వతంత్రుడుగా పోటీచేస్తాడట; అంతరంగికంగా బహుశా బ్రహ్మానందరెడ్డివర్గం అభ్యర్థిగా వుండబోతాడేమోనని రాజకీయజ్ఞుల వూహ. శాసనసభనుండి శాసన మండలికి ఎన్నికవాడానికి 28 ఓట్లు కావాలి కావాలట. ప్రత్యేకంగా ఏదో ఒక బలమైన వర్గం సహాయం లేకుంటే యిన్ని ఓట్లు సేకరించుకోవడం ఒక వ్యక్తికి సులభం కాదుగదా!

— —

సదరన్ సీడ్స్ కార్పొరేషన్

16/180 ట్రంకురోడ్డు - నెల్లూరు.

గ్రామ్సు: కామధేను – ఫోన్; 1499

మేము మావద్దగల ఈ దిగువ కనబరిచిన హైబ్రిడ్ సజ్జవిత్తనముల రేట్లు ఈదినమునుండి క్రిందివిధముగా తగ్గించుచున్నామని తెలుపుటకు సంతసించుచున్నాము.

1) NHB-3 సజ్జ రూ. 8–15 Kg.
2) NHB-5 సజ్జ రూ. 8–35 Kg.
3) BJ-104 సజ్జ రూ 8–75 Kg.
4) PHB-10 సజ్జ రూ. 8 75 Kg
5) PHB-14 సజ్జ రూ. 8–75 Kg

హైబ్రిడ్ సజ్జ వేస్తు రైతుసోదరులందరూ ఈ సదవకాశమును వినియోగించుకొని, నాణ్యతకు, నమ్మకమునకు పేరెన్నికగన్న మా

"సోనా" బ్రాండ్ విత్తనములనే వాడ ప్రార్థన.

సజ్జవిత్తనము అమ్ము డీలరులకు పైరేట్లపై ఆకర్షణీయమైన కమీషన్ యివ్వబడును. వెంటనే సంప్రదించండి.

మేనేజింగ్ పార్టనర్.

'కొల్లేటి కాపురం' మీద కోటి ఆశలున్నాయి!

తిలక్ దర్శకత్వంలో నిర్మించబడిన 'కొల్లేటి కాపురం' మీద తెలుగు సినిమా పరిశ్రమకు ఎన్నో ఆశలున్నాయి. ఈ పరిశ్రమ పేరు ప్రతిష్ఠలను పునరుద్ధరించి, జాతీయ స్థాయిలో గుర్తింపు గౌరవం సంపాదించ గలదని ఒక ప్రముఖ చిత్రం 'కొల్లేటి కాపురం' అనే అభిప్రాయం చాలా మందిలో బాలాబలంగా వుంది.

ఈనెల 18 తేదీ న్యూఢిల్లీలో 'కొల్లేటి కాపురం' ప్రదర్శించారు. ఢిల్లీ తెలుగు ఫిల్మ్‌సొసైటీవారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనకు కేంద్ర మంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ రాజ్‌బహదూర్, ఢిల్లీలోని ఆంధ్ర ప్రముఖులు వగైరాలు చాలామంది వచ్చారు. చిత్ర ప్రదర్శనానంతరం జరిగిన సభకు అధ్యక్షత వహించిన టూరిజం మంత్రి శ్రీ రాజ్‌బహదూర్-'కొల్లేటికాపురం'వంటి సాంఘిక ఆర్థిక సమస్యలను ప్రతిఫలించే చిత్రాలను రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించి, వినోదపు పన్ను మినహాయించాలని సూచించారు. కొల్లేరును ఒక టూరిస్టు కేంద్రంగా రూపొందించడానికి తాను సహకరించగలననికూడా మంత్రి హామీయిచ్చారు. కొల్లేరు ప్రకృతి సౌందర్య శోభకు మంత్రిగారు ముగ్ధులయ్యారు; దాన్ని అభివృద్ధిపరచి, ఒక విహారకేంద్రంగా పదిమంది దృష్టిని ఆకర్షించేటట్టు చెయ్యడంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా తగినశ్రద్ధ వహించగలదని ఆయన ఆశించారు.

దర్శకుడు తిలక్ మాట్లాడుతూ, 'కొల్లేటి కాపురం' పూర్తిగా ఆర్ట్‌డోర్సులో తీసిన తొలి తెలుగు చిత్రం అన్నారు. కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాలమధ్య దాదాపు 260 చదరపు మైళ్ళలో ఈ చిత్రాన్ని నిర్మించామని ఆయన తెలియజేశారు.

సినిమాలేఖ

దీవుల్లో వసతులు లేని మారుమూల గ్రామంలో షూటింగ్ జరిపారట. కొల్లేరు సరస్సులో నివసించే ప్రజల బ్రతుకులకు సంబంధించిన కథ గనుక ఆ సరస్సులోనే కెమెరాను పెట్టుకొని, లైటింగ్ ఏర్పాటు చేసుకొంటూ చిత్రీకరణ చేయవలసి వచ్చిందట.

పార్లమెంటు సభ్యుడు శ్రీ పి వెంకట సుబ్బయ్య, ఢిల్లీ తెలుగు ఫిల్మ్ సొసైటీకి చెందిన శ్రీ బి. ఆర్. రావు దర్శకనిర్మాతలను అభినందిస్తూ, ఈచిత్రానికి వినోదపు పన్ను మినహాయించడం సబబు అన్నారు.

సాధారణంగా పాత తెలుగు సినిమాలు మాత్రమే ఢిల్లీలో ప్రదర్శింపబడుతుంటాయి. మరి ఇంతదాకా తెలుగుదేశంలోనే విడుదల కాని కొత్త చిత్రాన్ని తొలిసారి ఢిల్లీ ఆంధ్రులు చూడగల్గడం విశేషమే!

'కొల్లేటి కాపురం' ఒక అదర్శాలకి అంకితమైన చిత్రం. ఎదుగూ బొదుగూ ఎరుగని మన పల్లెకాంపలను కొందరు స్వార్థపరులు ఎట్లా దోచుకొంటున్నారో, వారి అభివృద్ధికి వాళ్ళెట్లా అడ్డుతగులుతున్నారో ఈ చిత్రం వ్రతిబింబిస్తుంది.

ఎస్ ఎ. మూవీస్ పతాకం క్రింద గుమ్మడి శ్రీమన్నారాయణ, కొల్లి వర కృష్ణారావు నిర్మించిన ఈ చిత్రంలో కృష్ణ, ప్రభ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, ముక్కామల, త్యాగరాజు, మాడా, మమత తదితరులు; జగ్గయ్య, గుమ్మడి అతిథులుగా నటించారు. సంగీతం పెండ్యాల; కెమెరా బి ఎస్. ఆర్ స్వామి; చిత్రం నిడివి 2 గంటలా 10 నిముషాలే!

'భూమికోసం'వంటి ప్రయోజనాత్మక చిత్రం అందించిన అభ్యుదయ దర్శకుడు తిలక్. ఆ చిత్రానికి అటు ప్రభుత్వంనుంచి కాని ఇటు ప్రజలనుంచి కానీ రావల్సినంత ప్రోత్సాహం రాలేదు. ఐనా ధైర్యంగా ఆ దారినే నడిచాడు తిలక్. 'కొల్లేటికాపురం' తెలుగువారి పరువు కాపాడితే తిలక్ మరో సారి అభినందనీయుడవుతాడు.

కాదేది సినిమా కథకనర్హం

చోమనదుడి

'అగ్గిపుల్లా కుక్కపిల్లా సబ్బుబిళ్ళా
కాదేదీ అనర్హం కవిత్వానికి'-

అన్నట్లే సినిమాకథక్కూడా అనర్హ వస్తువంటూ ఏదీలేదని, దర్శకుడికి ప్రతిభా వ్యుత్పత్తులతోపాటు ప్రత్యేక సామాజిక దృష్టివుంటే ఏదైనా అనర్హ వస్తువు కాగలదని మరోసారి నిరూపించే అసాధారణ చిత్రం 'చోమనదుడి'. బి. వి. కరంత్ దర్శకత్వంలో నిర్మించబడిన ఈ కన్నడ చిత్రాన్ని నెల్లూరు ఫ్రొఫిల్మ్‌యువారు 20 తేదీ ప్రదర్శించారు.



ఏదో సినిమాలో హీరో బొమ్మ అంటే మనం వెంటనే నమ్మలేం-ఇటువంటి మనిషి మనకు ప్రతిపల్లెలోనూ కనబడ్తాడు గనుక. 'చోమన దుడి' లో చోముగా వాసుదేవరావు.

'దుడి' అంటే డప్పు. చోమ అనే హరిజనుడు వాయించుకునే డప్పు ఈ చిత్రానికి ప్రాణవాయువు. అతడు కడిపెడు కష్టాలలోనూ, సన్న సన్న సంబరాల్లోనూ, ఒళ్ళు తెలియని ఆవేశంలోను ఆవేదనలోనూ ఆ డప్పు వాయించుకొని తన్మయుడవుతాడు. అతడికొక కూతురు, నల్గురు కొడుకులు, ఒక కుక్కపిల్ల, ఎడలలో దొరికిన రెండు దూడలు. శంకరప్పయ్య అనే భూస్వామి దగ్గర కాస్త పొలం కౌలుకు తీసుకోడానికి అతడు 'కళ్ళాక్ట' పడుతుంటాడు. హరిజనుడు సొంతంగా వ్యవసాయం చెయ్యకూడదని, అది ధర్మవిరుద్ధమని శంకరప్పయ్య అభిప్రాయం.

చోమ చేసిన అప్పు తీర్చడానికి అతని పెద్దకొడుకులిద్దరూ కాఫీ ఎస్టేట్‌లో కూలికి వెళ్తారు. అక్కడ ఒక కొడుకు మేరీ అనే క్రైస్తవ యువతిని పెళ్ళాడి మతంలో చేరిపోతాడు. మరొక కొడుకు తిరిగొచ్చి, కాఫీ ఎస్టేట్‌నుంచి తెచ్చుకొన్న విషజ్వరంతో ప్రాణం విడుస్తాడు.

అప్పు తీర్చడానికి కుమార్తె వెళ్తుంది, అక్కడ తన శీలాన్ని కోల్పోయి తిరిగి వస్తుంది. పెళ్లి కలంపోయినా చోమ అప్పు తీరుతుంది. ఆ సంబరంలో చోమ శంకరప్ప

—కొరవ 9 వ పేజీలో

నెల్లూరు 1వ అడిషనల్ జిల్లా జడ్జి కోర్టులో

E. P. 16/76 O S 23/58 Sub Court Nellore

జొన్నవాడ శ్రీ మల్లికార్జునస్వామి. శ్రీ కామాక్షితాయి దేవస్థానం ట్రస్టీలు

1 వేమిరెడ్డి అంకిరెడ్డి వగైరాలు — పిటిషనరు

ఆనుకుర్తి సుబ్బరామానాయుడు — రెస్పాండెంటు

ఈ డిక్రీబాకీకిగా రెస్పాండెంటు తాలూకు క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తే 19-7-76 దిన పై కోర్టువద్ద యేలం వేయబడును

షెడ్యూలు :- నెల్లూరు తాలూకా, అంబాపురం గ్రామంలో-

వ నెం	మెట్ట లేక మాగాణి	సర్వే నెంబరు	పూర్తి విస్తీర్ణం	అనుభవ విస్తీర్ణం	డిక్రీదారు విలువ	అమీనా విలువ
1)	మాగాణి	19-16	0-22	0-22	రు 440	రు 660
2)	,,	24-5	0-30	0-30	రు 600	రు 900
3)	,,	50-10	0-49	0-49	రు 900	రు 1500
4)	,,	63-8	0-18	0-18	రు 360	రు 500
5)	మెట్ట	100-16	0-24	0-24	రు 120	రు 200
6)	,,	105-1	21-64	కు 4 57	రు 3605	రు 2218
7)	,,	90-2	5-26	,, 1-31	రు 655	రు 600
8)	,,	32-4	0-32			
		33-3	0-87			
		47-14	0-27			
		74-2	0-23	,, 2-38	రు 690	రు 1038
		74-11	0-24			
		93-1	5-20			
9)	మాగాణి	21-6	0-16			
	,,	51-2	0-60	,, 0-42½	రు 840	రు 1500
10)	,,	16-18	0-46			
		26-10	0-14	,, 0-30	రు 600	రు 900
11)	,,	52-4	2-15	,, 0-72	రు 1440	రు 2000
12)	,,	61	2-89			
		62-1	0-48	,, 1-12	రు 2240	రు 3000
13)	,,	27-1	0-63			
		34-4	1-63			
		59-5	0-76	,, 1-26	రు 2520	రు 2500
		57-19	0-56			
		70-5	0-20			

మేకపాటి ఆదిశేషారెడ్డి
పిటిషనరు వ్యకీలు

"మా చిన్న పిల్ల చలాకీగా, ఆరోగ్యంగా, చురుగ్గా పెరగాలని నాకోరిక. అందుకే నేను రోజూ ఆమెకు బోర్న్‌విటా ఇస్తాను."



"ఇప్పుడు ఆమెకు తగ్గట్టుగా ఉండేందుకు నాకూ బోర్న్‌విటా అవసరం"

"...మా మొత్తం కుటుంబం రోజూ రెండు పూటలా బోర్న్‌విటా త్రాగుతుంది. దానికి అనేక కారణాలున్నాయి. ఎందుకంటే, దానిలో మాల్ట్, పాలు, గ్లూకోజ్ మరియు పంచదారలతోపాటు బోర్న్‌విటా ప్రత్యేకమైన కోకో కలిగియున్నది. ఆయన అంటారు అత్యంత శక్తిదాయకమైన ఆహారంలో కోకో ఒకటి అని. మరియు బోర్న్‌విటా ఏ ఇతర మాల్టుకలిగిన ఆహార పానీయంకన్నా అధికంగా కోకో కలిగియున్నది. బోర్న్‌విటాలోని కోకో దాన్ని మరింత రుచికరం చేస్తుంది. మా చిన్న పిల్లకి అదంటే ఎంతో ఇష్టం—దాని వల్ల అది ఆమె యొక్క కండరాలు, ఎముకలు మరియు మెదడు పెరుగుదలకు అవసరమైన, అమూల్యమైన పోషకత్వమంతా ఆమెకు చేకూరుతుంది. ఇంకేం బోర్న్‌విటా ఏ ఇతర ఆహార పానీయముంకన్నా ఎంతో రుచిగా కూడా. నేను కప్పుకు రెండు చెంచాలు వేస్తాను. (మిగతా ఆహార పానీయాలలాగా) కాని బోర్న్‌విటా చాలా ఎక్కువ రోజులు వస్తుంది. దాని రుచి మీకే తెలుస్తుంది."



క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా

శక్తి ఉత్సాహం మరియు రుచికోసం ఆదర్శమైన ఆహార పానీయం

ప్రతి తర్వాత అధికమైన శక్తులు, ప్రతి కప్పులో అధికమైన రుచి!

ముఖ్య ప్రకటన

నేను, మరి ఆరుగురు కలసి, జాయింటుగా బృందావనం గ్రామ కాపు రస్తులు చిన్ని సుబ్బరత్నమ్మ, వైఫ్ ఆఫ్ చిన్ని సుబ్బరామయ్య గారినుండి 87 ఎకరముల మెట్టభూమిని కొను వుద్దేశ్యముతో నాపేరన అగ్రిమెంటు వ్రాయించుకొని డబ్బు యిచ్చివున్నాను. ఆభూమి అన్నయ్యగేటువద్ద అనపల్లిపాడుగ్రామం ఏరియాలో వున్నది. సదరు భూమిని కరణముద్వారా కొలిపించి, కొన్నరుకాలములో మిగిలిన క్రయధనమును తీసికొందుమని వ్రాసి యిచ్చియున్నారు. భూమిని కొలిపించుటకు టయిము కావలెనని ఒకనెల గడువుకూడా తీసికొనియున్నారు. కాని ఆమె యింత వరకు మాకు సరియయిన దాఖలాభూమిని చూపక, చాగు చేయుచూ వేరొకరికి అమ్మ చూపుచున్నట్లు తెలియుచున్నది. అందుకై చట్టరీత్యా నోటీసుకూడా యిచ్చివున్నాము. ఎవరైనా ఆ భూమిని వారివద్ద కొనిన యెడల కష్టనష్టములకు వారే గురియగుదురని తెలియపరచుచున్నాము.

భూమి వివరములు నాలగు ఈదిగువ ప్రకారంగా 1, 2 సర్వేనెంబర్లలో 27 ఎకరములు, 76, 78 సర్వేనెంబర్లలో 10 ఎకరములు దీనికి సంబంధించిన దస్తావేజులు, అగ్రిమెంటు కాలములో మాకు వప్పజెప్పియున్నారు. ఇట్లు,

వ్యయాగ వెంకటావు

బృందావనం – నెల్లూరు.

నెల్లూరు పర్మెనెంటుఫండ్ స్థాపకుడు చెంచల్రావు

(4వ పేజీ తరువ)

రసవాదం, దేవతోపాసనాదులన్నా ఆసక్తి జాస్తి. ఉర్దూ, పార్శీ భాషలు, సాము గరిడీలుకూడా నేర్చారు. నెల్లూరులో చదువు పూర్తికాగానే మద్రాసు వెళ్లాలని ఆశ పడ్డారు కానీ ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోయింది. ఇంతలో జడ్జివాకర్ ఒకసారి పిలిపించి, పరీక్షల్లో చెంచలరావు కనబరచిన ప్రతిభకు ముచ్చటపడి, తన కోర్టులో రు 10 ల జీతంతో ఉద్యోగమిస్తానన్నారు. 1851 ఫిబ్రవరి 16 తేదిన చెంచలరావు కోర్టు ఉద్యోగంలో చేరారు. వాకరు, ఆయన తర్వాత జడ్జిగావచ్చిన ముర్రే చెంచలరావును ఎంతగానో అభిమానిస్తూ, క్రిమినల్ కేసుల్లో ఇంటర్ ప్రిటర్ను అవతలపెట్టి ఆయనచేత తర్జుమాలు చేయిస్తుండేవారు.

కొంతకాలానికి చెంచలరావు భార్య మరణించింది. వెంటనే ఉప్పులపల్లివారి ఆడపడుచు సుబ్బమ్మను చెంచలరావు పెళ్లి చేసుకొన్నాడు. అప్పటికాయన వయస్సు 20; ఆమెకు 8 ఏళ్ళు ఈ బాల్య వివాహం చెంచలరావుకు నచ్చినట్లు కానీ కులధర్మాన్ని అనుసరించకతప్పలేదు.

తర్వాత 1853 ఏప్రిల్లో చెంచల్ రావు కందుకూరు తాలూకా రామాయపట్నంలో హెడ్ రైటరుగా నియమింపబడ్డారు అనాటి సబ్ కలెక్టరు రక్షఫ్, ఆయన తర్వాత వచ్చిన మిందిన్ చెంచల్ రావును అమితంగా అభిమానించేవారు, గౌరవించేవారు.

ఆ రోజుల్లో కంఫెనీ ప్రభుత్వానికి శిస్తులు చెల్లించనిదే రైతులు తమపంట మహసూలు చేసుకోకూడదనే నిబంధన వుండేది. దాన్ని సడలించి, శిస్తుబాకీలకు స్థిరచరాస్తులమీద రాబట్టుకోవాలని రెవిన్యూ బోర్డు ఉత్తర్వుచేసింది. ఆ ఉత్తర్వు మంచి చెడ్డలు మిధిన్దొర పరిశీలిస్తుండగా అది ఆచరణయోగ్యంకాదని, ప్రభుత్వానికి నష్టకరమని శిరస్తదారు అర్థంచెప్పారు. అప్పుడు చెంచలరావు కలిగించుకొని, ఆ ఉత్తర్వు రైతుకూ ప్రభుత్వానికీ లాభకరమని, చిన్నరైతులకు శ్రేయోదాయకమని వాదించి మింధిన్ ను ఒప్పించారు. ఆ విధంగా చెంచలరావువల్ల ఆ రోజుల్లో రైతాంగానికొక ఎనలేనిమేలు జరిగింది.

1854 లో కందుకూరు సబ్ డివిజన్లో పెద్ద గాలివానవల్ల చాలా చెరువులు తెగిపోయాయి. వాటికి మరమ్మత్తులు చేయించడంలో చెంచల్ రావు సమర్థతతో శ్రద్ధతో పనిచేసి, రైతులను ఆదుకొన్నారు. 1855 నవంబరులో ఆయన చందలూరు తాలూకాకు అక్టింగ్ తాసిల్దారయ్యారు. అప్పటికాయన వయస్సు 23 ఏళ్ళు. అంతచిన్న వయస్సులో తాసిల్దారు పదవికి రావడం ఆ రోజుల్లో అరుదుగావుండేది. కొంతకాలం తర్వాత తిరిగి సబ్ డివిజన్ రైటర్గా నియమింపబడి, ఆతుపిమ్మట ఇనమనమెళ్ళూరుకు తాసిల్దారు అయ్యారు. అక్కణ్నుంచి 1857 లో కావలికి బదలీ అయ్యారు. కావలిలో వుండగా హుజూరు హెడ్ మన్సిష్టానం ఖాళీకావడంతో, కలెక్టరు ఎల్లిజ్ ఆయన్ను ఆ పదవిలో నియమించాడు తర్వాత ప్యూబర్ కలెక్టరుగావచ్చి, నెల్లూరు తాలూకాలో శిస్తుబాకీలు చాలా నిల్చిపోయినందువల్ల చెంచల్ రావును నెల్లూరు తాసిల్దారుగా వేశాడు. నలభైరోజుల్లో తాలూకాలోని శిస్తుబాకీలన్నీ వసూలు చేశారు చెంచలరావు. తర్వాత ఆయన్ను నెల్లూరునుంచి కావలికి, అక్కణ్నుంచి ఒంగోలుకు మార్చారు. 1856లో చెంచల్ రావు నరసాపూరు సబ్ డివిజన్ శిరస్తాదారుగా ప్రమోషన్ పొందారు. మరునటేడే ఆయన మరొక మెట్టుఎక్కి గోదావరి జిల్లా తణుకు తాలూకాకు నాల్లన్గేడు ఇనామతి డెప్యూటీ కలెక్టరుగా నియమింపబడ్డారు. తర్వాత కొంతకాలానికి అదే హోదాలో నెల్లూరికి మార్చబడ్డారు. నెల్లూరుజిల్లాలో ఇనామతి విచారణ చాలావరకు చెంచలరావుచేతనే తీర్చబడింది. మధ్య కొద్దిరోజులు గంటూరుకు బదలీఅయి, తిరిగి నెల్లూరు చేరుకొని ఇనామతి అంతా పూర్తిచేసి, 1863 లో ఇనామతి ప్రధానమంత్రి అయ్యి, కోయంబత్తూరు వెళ్ళారు. అక్కడ 1866 లో ఇనాం కమీషనరుకు ముఖ్య ప్రధానిగా నియమింపబడ్డారు. 1869 లో ఇనామతిశాఖ ముగిసిపోవడంతో చెంచల్రావు చెంగల్పట్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టరయ్యారు తర్వాత గోదావరి జిల్లాలో మూడునెలలు పనిచేసి, మద్రాసు సాల్టు కొటారుల డిప్యూటీ కలెక్టరుగా నియమించబడి, ఆ డిపార్టుమెంటులోని అవినీతిని లంచగొండితనాన్ని చాలావరకు నిర్మూలించారు. తర్వాత వెయ్యి రూపాయల జీతంమీద మద్రాసు రెవిన్యూ బోర్డు శిరస్తాదారయ్యారు. అందులో ఏడేళ్ళువుండి, పిమ్మట స్టాంపులు. స్టేషనరీ డిపార్టుమెంటు సూపరింటెండెంటు అయ్యారు.

—ఇట్లా లెక్కలేనన్ని ఉన్నతోద్యోగాల్లో 36 ఏళ్ళు నిర్విరామంగా పనిచేసి, జనరంజకమైన అధికారిగా పేరు ప్రతిష్ఠ లార్జించి, 1887 లో చెంచల్రావు నంవత్సరానికి 6 వేల రూపాయల పెన్షన్ మీద రిటైరయ్యారు. తన ఉద్యోగ విరమణను గూర్చి 'స్వీయచరిత్ర సంగ్రహం'లో ఆయన ఇట్లా రాసుకొన్నారు– "నాయుద్యోగదశయందాద్యంతములు నేను పరిశుద్ధుడనుగ నుంటిని. ఇనామతి కమీషనులో నేజేసిన నిష్కల్మషసేవవలన గవర్నమెంటు రెవిన్యూయొక్క గొప్ప వృద్ధికొరకు యూకర మేర్పడినది జడ్జిసేవ నేను స్వదేశ సంస్థానములలో జేసియుండిన మొఖల యుక్కప్రష్ఠమగు జాగీరు నాకు లభించియుండును. కొద్దిపాటి యాదాయమునకై గవర్నమెంటువారు నన్ను పింఛనుకు బోవలసినట్లుజేసిరి. అంతియుగాక నాకు వ్యయభాగమధికము చేయగల గౌరవమద్యాదలనాకిచ్చిరి".

చెంచల్రావుగారు ఇట్లా నిష్ఠురోక్తులాడ్డానికి కారణం లేకపోలేదు. తన కుమారుడు కృష్ణారావును డిప్యూటీ కలెక్టరుగా నియమించమని ఆయన ప్రభుత్వాన్ని కోరారు కాని కృష్ణారావుకు అప్పట్లో బి. ఎల్. డిగ్రీ లేకపోవడంవల్ల అది ఫలించలేదు ఆదీ చెంచల్రావుగారి అసంతృప్తికి కారణం అయితే చెంచల్రావుగారి జీవితకాలంలోనే కృష్ణారావు బి. ఎల్. పాసై డిప్యూటీ కలెక్టరుగా నియమింపబడ్డారు.

చెంచల్రావుగారు ఉద్యోగ విరమణచేసే ముందు ఆయనకు ప్రభుత్వం 'కంపానియన్ ఆఫ్ ది ఇండియన్ ఎంపైర్' (సి. ఐ. ఇ.) బిరుదం ఇచ్చి గౌరవించింది. అంతేకాదు; మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్కు ఆయన్నొక అడిషనల్ మెంబరుగా నియమించిందికూడా. 1887, 88 లో ఆయన మద్రాసు కౌన్సిల్లోవుండి, తర్వాత 1891లో గవర్నర్ జనరల్ గారి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులయ్యారు.

చెంచల్రావుగారు రిటైరైన తర్వాత కొంతకాలం విశ్రాంతిగావుండి, 1888 లో కాళహస్తి సంస్థానానికి దివాన్గా అయ్యారు. ఆసంస్థానాభివృద్ధికి కృషిచెయ్యాలనే పట్టుదల మెతే ఆయనకు వుండిందికానీ, పరిస్థితుల ప్రాతికూల్యంవల్ల కొన్ని నెలలకే ఆ పదవి నుంచి విరమించుకోవలసివచ్చింది. తర్వాత 1889 నుంచి 1895 దాకా మైసూరు మహారాజా సంస్థానంలో కౌన్సిలర్గావున్నారు. ఆ రోజుల్లోనే ఆపదవిలో నెలకు రు1750లు జీతం పొందుతు.డేవారు. చెంచల్రావుగారి కార్యదీక్ష దక్షతను, సాహిత్య సంపదను మైసూరుమహారాజా ప్రశంసించి, ఆయన్ను 'రాజమంత్రప్రవీణ' అనే బిరుదంతో సన్మానించారు. చిట్టచివర– 1896 నుంచి 1901 దాకా–రామనాథపురం జమీందారీ ప్రధాన సహకారి (Co-adjutor) గా పనిచేసి విరమించుకొన్నారు.

చెప్పుకోదగిన చదువు లేకపోయినా, వెనుక పెద్ద ఆస్తిపాస్తులు ఆర్థికవసతులు లేకపోయినా కేవలం స్వశక్తితో ప్రతిభావిశేషాలతో ఉన్నత పదవులనలంకరించి నెల్లూరికి ఖ్యాతితెచ్చిన చెంచల్రావు 1901 మార్చి 5 తేదిన పరమ పదించారు.

తాను చేసుకొన్నరెండూ బాల్య వివాహాలే అయినా, చెంచల్రావుకు మొదట్నుంచీ ఆ దురాచారంమీద ఏహ్యభావమే! వయస్సు పెరిగేకొద్దీ ఆ అభిప్రాయమూ పెరుగుతూవచ్చి, వివాహాది సాంఘిక విషయాల్లో సంస్కరణావశ్యకతను ఆయన గుర్తించారు. ఐతే సంఘసంస్కరణ నోటిమాటలతో జరిగేదికాదని, స్మార్తగ్రంథాలను తెలుగు అర్థాలతో దేశంలో విరివిగా ప్రచారంచేస్తే శాస్త్రార్థాల్లోని లోపాలను అవే ప్రకటించుకొనగలవనినమ్మి, అప్పట్లో మద్రాసులో బ్రాహ్మసామాజికులు మన్నవ బుచ్చయ్యపంతులు వెలువరిస్తుండిన 'హిందూ జనసంస్కారిణి'లో పరాశరస్మృతి వగైరా స్మృతులకు తెలుగుఅర్థాలు వ్రాయించి వేశారు. అదిగాక ఋగ్వేద యజుర్వేద వివాహ ప్రయోగాలను, ఆపస్తంబాశ్వలాయన వ్యవహారకాండలను తెలుగు చేయించారు.

అప్పట్లో మద్రాసులో జరిగిన ఒక వితంతు పునర్వివాహానికి సంఘసంస్కార సమితి అధ్యక్షుడు దివాన్ బహదూర్ ఆర్. రఘునాథరావుగారితో కలిసి చెంచల్రావు వెళ్ళి, తాంబూలం తీసుకొన్నారని; అందుకు మత గురువులు ఆగ్రహపెట్టినారని; ఐతే చెంచల్రావు ఆ తాకీదు లక్ష్యపెట్టక పెదరలేదని; తర్వాత ఆ బహిష్కారం దన్నవల్లపోయిందని తెలుస్తూంది. చెంచల్రావు 'ధామ్మదీపిక' అనే ఉద్గ్రంథాన్ని, తన సొంత ప్రెస్సు 'ది గ్రోవ్ ప్రెస్'లో నాగరలిపిలో అచ్చువేయించారు.

నెల్లూరుమీద చెంచల్రావుకు ఎనలేని అభిమానం. మద్రాసులో మోస్తరు నెల్లూరికికూడా కొళాయిల సౌకర్యం కల్గించాలని 1886-87 ప్రాంతాల్లో ఇక్కడొక మహాసభ జరిపి, ప్రభుత్వానికి వినతులు పంపించారు. అప్పుడు మొదలైన ఆ ప్రయత్నం తర్వాత పాతికేళ్ళకు ఫలించింది.

మద్రాసులో 'మైలాపూర్ ఫండ్' అని వుండేది. అట్లాంటిదే నెల్లూరులో ఏర్పాటు చెయ్యాలని 1888 లో చెంచల్రావు నెల్లూరువచ్చి, ఒక సమావేశం ఏర్పాటు చేసి 'నెల్లూరు పర్మెనెంటు హిందూ మ్యూచుయల్ బెనిఫిట్ఫండ్' అనే పేరుతో, లక్షరూపాయల నిధితో ఒక సంస్థను స్థాపించారు. అది మొదట హిందువులకే ఉపకరిస్తుండింది తర్వాత 1899 లో దీన్ని 'నెల్లూరు పర్మెనెంట్ ఫండు'గా పేరుమార్చి అన్ని మతాలవారికీ ఉపకరించేట్లు రూపొందించారు.

చెంచల్రావు 1894 మార్చి 25 తేదిన నెల్లూరులో 'కర్నాటక వైద్యశాల' అనే పేరుతో ఒక ఆయుర్వేద వైద్యశాల స్థాపించారు.

చెంచల్రావు తెలుగదేశానికొక సంఘసంస్కర్తగా, నెల్లూరికి 'పర్మెనెంట్ ఫండు' స్థాపకుడుగా చిరస్మరణీయుడు.

— —

పంచాంగం

ఆషాఢమాసము

జూన్ 28 తేది మొదలు జూలై 27 తేదీ వరకు ఆషాఢమాసము.

వృష్ట్యర్ఘ్యరిష్టం

యీ మాసమున సింహాంగారక వర్ష ప్రతిబంధకమున్ననూ, గురు శుక్ర దృష్టి, శుక్రోదయ, శన్యస్తమయ వర్ష యోగముచే మంచివర్షము కురియనున్నది.

అర్ద్రకార్తె

జూన్ 21 తేది మధ్యాహ్నం 11–30 మొదలు జూలై 5 తేది సాయంత్రం 5–18 నిమిషములవరకు ఆర్ద్రాకార్తెయుండును.

జూన్ తిథులు

26 శని చతుర్దశి	సా.	6–45	గం.లు
27 ఆది అమావాస్య	రా.	7–34	,,
28 సోమ ఆషాఢ శుద్ధ పాడ్యమి	రా.	7–40	,,
29 మంగళ విదియ	రా.	7–17	,,
30 బుధ తదియ	సా.	6–49	,,

జూలై తిథులు

1 గురు చవితి	సా:	5–11	,,
2 శుక్ర పంచమి	మ	3–26	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు

అత్యధికమైన పంట అధిక లాభాలు




దారాస్ ఎగ్రోమిన్ ఛిలేటెడ్ పైరు మొక్కల పోషకాహారం

మీ పంట దిగుబడులను 20%గానీ అంతకుమించిగానీ పెంపొందించుకోండి.



• ఎగ్రోమిన్, భారతదేశంలో రూపొందించబడిన మొట్టమొదటి ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం. ఇది ఆకుల పై చల్లితే త్వరితగతిని, వ్యాప్తి చెందే విధానమువలన ఇది మొక్కలచే పూర్తిగా గ్రహించబడుతుంది.
• ఎగ్రోమిన్ నీటిలో పూర్తిగా కరుగుతుంది. ఇది వ్యవసాయ రంగానికి సంబంధించిన ఇతర రసాయనాలతో (పురుగు మందులు మరియు తెగుళ్ళ మందులతో) కలిపి వాడేందుకు అనుకూలమైనది.
• ఎగ్రోమిన్ ఎరువులను (సహజసిద్ధ మరియు కాంప్లెక్సు) మరింత బాగా పనిచేసేలా చేస్తుంది.
• ఎగ్రోమిన్ పంటల నాణ్యతను, దిగుబడిని పెంపొందిస్తుంది.





దారాస్ ఎగ్రోమిన్

తక్కువ ఖర్చుతో పంటదిగుబడులను పెంపొందించే ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం

ఆహారధాన్యాలు • మినుములు • వాణిజ్యపంటలు • సుగంధ ద్రవ్యాలు • కంద్లు • కూరగాయలు • పూలతోటలు • తోటపంటలు • కాఫీ
తేయాకు కోసం ప్రత్యేకమైన ఫార్ములాలో ఎగ్రోమిన్ లభిస్తుంది.

పూర్తి వివరాలు కావాలంటే ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:
ఏరిస్-ఎగ్రోజెట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లి., పి.బి. బాక్సు నెం. 9417, బొంబాయి 400 005.

—డిస్ట్రిబ్యూటర్స్—

మహాలక్ష్మి అగ్రో కెమికల్ ఏజన్సీస్, 26-1-90, ఓల్డు క్లబ్ రోడ్ – గుంటూరు-1.
Ch. యజ్ఞయ్య, అండ్ సన్స్, 1/A, రాష్ట్రపతిరోడ్–సికిందరాబాదు-500003

జిల్లా స్వాతంత్ర్య సమర చరిత్రను వృద్ధయోధులే వ్రాస్తారట!

నెల్లూరు జిల్లా స్వాతంత్ర్య సమర చరిత్రను సమగ్రంగా సాధికారికంగా రూపొందించాలనే ప్రతిపాదన చరిత్రకారులకంటే ఎక్కువగా మన వృద్ధయోధులను కదిలించి నట్టుంది. 14 తేది శ్రీ గాదిరాజు రాశయ్య అధ్యక్షతన జరిగిన నె. జి. స్వాతంత్ర్య సమరయోధుల సంఘ కార్యవర్గ సమావేశంలో ఈ చరిత్ర రచనకు తామే పూను

జిల్లావార్తలు

కోవాలని ఒక తీర్మానం చేశారు. తీర్మానమే కాదు; బొమ్మా శేషురెడ్డి, గుద్దేటి వీరసుబ్రహ్మణ్యం, కె. ఎల్. నారాయణరావు, మిట్టపల్లి రాధాకృష్ణయ్య, గాదిరాజు రాశయ్యగార్లను ఒక సంఘంగా నియమించడం కూడా జరిగింది.

చరిత్రకారులది పరిశోధన; సమరయోధులది స్వీయానుభవం. ఈ వృద్ధులు తమ తమ అనుభవాలను అతిశయోక్తులు లేకుండా సంకలనపరిస్తే, అదే చాలు. ముప్పయ్యేళ్ళ క్రితం కొమండూరు పార్థసారథి అయ్యంగారు 'కాంగ్రెసుసేవ' అనే పుస్తకం వ్రాసిపెట్టి పోయారు. అది ఎంత అసుందరంగావున్నా, ఈనాటికి జిల్లాలో కాంగ్రెసు ఉద్యమంగూర్చి తెలుసుకోలంటే అదొక ఆకరగ్రంథంగావుంది. అట్లాగే ఈసమరయోధుల కూడా తమద్ఞాపకాలను గ్రంథనం చేయడం ఎంతైనా అవసరం. అది సమగ్ర చరిత్ర కాకపోయినా, రేపటి పరిశోధకుడికి ఉపకరించే ముడిసరుకుగా వుండగలదు కదా!

ఆ కార్యవర్గ సమావేశం 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికను హర్షిస్తూ, తమకు ప్రభుత్వం ఇవ్వాల్సిన భూమిని భూసంస్కరణల మిగులు భూముల్లో యివ్వాల్సిందిగా కోరింది. శాసనసభ్యులమాదిర్నే తమకూ ప్రభుత్వం వైద్యసదుపాయం యిచ్చి వుండనీ; అందులో వరుమాన నిబంధనను తొలగించి కుటుంబసభ్యులందరికీ వైద్య సహాయం చెయ్యాలనీ కోరింది.

ఏడవలూరు మూషికోపాఖ్యానం!

కోవూరు తాలూకా విడవలూరులో ఇటీవల మూషికోపాఖ్యానం హుషారుగా జరిగింది. ఒకేఒక ఎలుకల బోనుతో నాలుగు రోజుల్లో 811 ఎలుకలను పట్టారట! చేపూరు రమణయ్య కొట్టుపారంతో ఈ ప్రయోగం జరిగింది. ఈ 'యమబోను' ఖరీదు రు 26 లేనట. దానితో ఒకతడవకు శత మూషిక సంహారం జరవవచ్చునట! 'ధాన్యరక్షణోద్యమం' క్రింద ఎలుకలను పట్టే ఈ కార్యక్రమానికి విడవలూరును ఆదర్శ గ్రామంగా ఎంపికచేసి 15 తేది నుంచి ముమ్మరంగా సాగించారు. ఈ బోనుతోనేగాక, ఇంకా రకరకాల మందులు గింజులువాడి ఎలుకల్ని పట్టారు.

ఈ కార్యక్రమం కోవూరు సమితిలో పూర్తి అయిన తర్వాత, ఇతర సమితులకు విస్తరిస్తామని టెక్నికల్ అసిస్టెంట్ శ్రీ పి. రమేష్‌బాబు తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ ఏర్పాటుచేసిన ఈ పథకం క్రింద శ్రీ రమేష్‌బాబు, సమితిసిబ్బంది సహకారంతో చురుగ్గా పనిచేస్తూ సత్ఫలితాలను పొంది, రైతులకు ప్రత్యేకంగా వివరిస్తున్నారు.

సూళ్ళూరుపేటలో ఆనం మంత్రి

మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి 20 తేది స్వామికార్యం స్వకార్యంగా సూళ్ళూరుపేట, నాయుడుపేట డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు వగైరా గ్రాడ్యుయేట్ల సభల్లో ఉపన్యసించారు. తమిళనాడుకు 1978 ఆఖరులో మంచినీరు సరఫరా చెయ్యబోతున్నామని- అంటే సూళ్ళూరుపేటదాకా సోమశిల రాబోతుందని-, మైనరు గేషణ పనులన్నీ మరొక రెండు మూడేళ్లలో పూర్తి కాబోతున్నాయని, ఇరవైసూత్రాల పథకం క్రింద ప్రతి పేదవాడికి ఇళ్ళస్థలం యిచ్చి తీర్తామని ఆయన హామీలిచ్చారు.

నాయుడుపేట సభలో శ్రీ కె. వి. సుబ్బారావు, శ్రీ టి బాలకృష్ణమూర్తి, సూళ్ళూరుపేట సభలో డాక్టరు వి రామమూర్తి, సర్పంచ్ శ్రీ ఎ. వెంకటేశ్వర్లు గుప్త, లాయరు శ్రీ బి. వేణుగోపాలరెడ్డి, టీచరు శ్రీ ఎల్. సీతారామరెడ్డి, ఇర్నిలిస్టు శ్రీ ఆర్. ఎం. ఆంజనేయులు ప్రసంగించారు.

ఉత్తమ మహిళా మండలులు

వెంకటగిరి సమితిలోని వెముళ్ళపూడి, ఇందుకూరుపేట సమితిలోని వరిగదిపూడి గ్రామాల మహిళామండలులు 1975-76కు ఉత్తమమైనవిగా ఎన్నికై బహుమతులు పొందాయి.

జిల్లా మహిళా సంక్షేమశాఖ కార్యాలయంలో 21 తేది జరిగిన సభలో డి ఆర్. ఒ. శ్రీ ఆర్. రామచంద్ర ఈరెండు మహిళామండలుల అధ్యక్షురాళ్ళకు చెరి రు 400 ల బహూకరించారు: ఆ డబ్బుతో

—కారవ 10 వ పేజీ

కొత్తపార్టీ

(8 వ పేజీ కొరవ)

ఈ భావాలు ఎర్రటి ప్రపంచంలో విప్లవాత్మకమైనవి.

ఇది మంచి మార్పు.

విభిన్న రాజకీయ-ఆర్థిక తత్త్వాలు సఖ్యంగా వుండడానికి ఒక నూత్న ప్రాతిపదిక ఏర్పడింది.

అగ్రరాజ్యాలకి కలహించాని, కలిసికట్టుగా ఇతరదేశాల అభివృద్ధికై పాటుపడడమే మిగిలింది.

అది జరిగినపుడు సంపన్న-నిర్ధమాన రాజ్యాలమధ్య వచ్చిన పేచీలు అంతరించవచ్చును.

ఒక నూత్నయుగారంభానికి ఇది నాందియా? ఏమో? వేచిచూడటం ఓపిక పట్టండి.

పాదయాత్రా విశేషాలు

(8వ పేజీ కొరవ)

పెద్దసభ జరిగింది; శ్రీ ఈపూరు కుమారస్వామిరెడ్డి అధ్యక్షించారు. సర్పంచ్ శ్రీ కె. పెంచలరెడ్డి, శ్రీ ఈదూరు మనోహరం, శ్రీ పల్లెం పెంచలయ్య మాట్లాడారు. కందలిలో 30 వేల ఏటికాల్వ బ్రిడ్జికి జనార్దనరెడ్డి శంకుస్థాపన చేశారు.

ఇవన్నీ ముగించుకొని జనార్దనరెడ్డి బృందం చెన్నూరు చేరుకొంది. ఇది పొలిటికల్ యాత్ర. గ్రామమంతా తరలి వచ్చిందేమో చెరువు యూగినట్లుయ్యింది; పాదయాత్ర బృందానికి చెన్నూరీయులు అక్కడ స్వాగతమిచ్చారు. మామూలు పాదయాత్ర స్వాగతంకాదు; సంప్రదాయకమైన బ్యాండు సన్నాయ్ బాణసంచా గార్లెండుల రాజకీయ స్వాగతం! ఐదుగంటలసేపు హరిజనవాడలు గిరిజనవాడలు తిరిగారు; ఆరు ప్రారంభోత్సవాలు జరిపారు; గొప్ప బహిరంగసభలో ఉపన్యసించారు. మూడు హరిజనవాడలకు ఆరోజుతో ఆయి లొచ్చాయి; వారి ఆనందానికి మేరలేదు రజకసంఘం సొసైటీని ప్రారంభించేసున్నారు; ముస్లింలు జనార్దనరెడ్డి బృందాన్ని తమ మధ్యకు తీసుకపోయారు. ఒక సినిమాహాలుకు ప్రారంభోత్సవం జరిగింది. తర్వాత బహిరంగసభ జనార్దనరెడ్డిని చెన్నూరీయులు పూలమాలతో ముంచి ఎత్తారు. తమకు మంచినీటి సౌకర్యాన్ని కల్గించిన కృతజ్ఞతను గ్రామస్థులు ఆవిధంగా ప్రదర్శించారు. సభకు శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి అధ్యక్షతవహించారు. శ్రీ వదలవాడ వెంకటశేషయ్య స్వాగతం చెప్పారు చెన్నూరుకు హాస్పిటల్ కూడా సాధించగలనని జనార్దనరెడ్డి హామీయిచ్చారు.

—స్థూలంగా ఇవీ జనార్దనరెడ్డి పాదయాత్ర ద్వితీయాధ్యాయం విశేషాలు. చెన్నూరు మాత్రం ఆరోజు పులకించింది; జనార్దనరెడ్డి బృందానికి బ్రహ్మరథం పట్టింది. రాజకీయంగా యిదొక పెద్దమార్పు. విశేషం శ్రీయుతులు వేమారెడ్డి రామచంద్రారెడ్డి, సి. సి. ఆర్. గోపాలరెడ్డి, ఈపూరు కుమారస్వామిరెడ్డి, వదలవాడ వెంకటేశ్వర్లు; మరికొందరు నాగసిద్ధయ్య, బి. భద్రయ్య, వై. దలపతిరావు, గుర్రం పెంచలయ్య, శ్రీనివాసులురెడ్డి, బి. సుబ్బారెడ్డి, బి శంకరరెడ్డి, వి. గురపరాజు, పి. సుందరరామిరెడ్డి ప్రభృతులంతా పాదయాత్రలో పాల్గొన్నారు

—మా గూ. వి

దోమనదుడి

(7వ పేజీకొరవ)

మ పాలంయిస్తానని అడుగుతాడు, అతడు యిస్తాడు కొద్దిరోజులకు దోమ చిన్నకొడుకు నదిలో స్నానంచేస్తూ సుడిగుండంలో చిక్కుకొని చస్తాడు. కొందరు బ్రాహ్మణ యువకులు వాణ్ణి రక్షించగల్గివుండీ, అస్పృశ్యుడు గనుక అట్లాగే వదిలేస్తారు.

దోమ క్రైస్తవంలో చేరితే పొలం యిప్పిస్తానని ఒక క్రైస్తవుడు చెప్తాడు. దోమకు ఆశ చిగురిస్తుంది కానీ అతనిలోని మూఢభక్తి- లేదా భయం- అడ్డువచ్చి వెనక్కు తీసుకెళ్తుంది.

దోమ ఇంటికి తిరిగివచ్చేసరికి పెల్లి కాఫీ ఎస్టేట్ గుమాస్తాతో ప్రేమాయణం సాగిస్తుంటుంది. దోమలో సహనం పూర్తిగా నశిస్తుంది ఆ ఆవేశంలో అతడు మడక కట్టుకొని వెళ్ళి కసితీర్చుకొన్నట్లు పొలందున్నతాడు. తర్వాత ఆ దూడలను అడవిలోకి తరిమి, నాగలిని ముక్కలు ముక్కలు చేసేసి, గుడిసెలోకి వెళ్ళి వీరావేశంతో డప్పు వాయించుకొంటూ ప్రాణం విడుస్తాడు.

ఈకథ ఎంత సాదాగా సహజంగా వుందో, కథనంకూడా అంత సూటిగా నిరాడంబరంగా సాగుతుంది. భూమికోసం భుక్తికోసం నిరంతర పోరాటం సాగించి, అడుగడుగునా ఓటమి నెదుర్కొని, కడకు 'తలవంచుక వెళిపోయిన' ఒక నిరుపేద హరిజనుడి నగ్న జీవితానికిదొక ప్రతిబింబం అందువల్లనే ఇదేదో కథగా అనిపించదు; వాస్తవజీవితాన్ని చూస్తున్నట్లుంటుంది. ఒక్కొసారి కేవలం డాక్యుమెంటరీమాదిరిగా కూడా చిత్రం నడుస్తుంది. సహజత్వం కల్గినచిత్రాలు డాక్యుమెంటరీ విధానానికి చేరువగా ఉండక తప్పదుకదా! చిత్రీకరణలో ఎక్కడా కథ వెలుగులు, క్లోజప్‌లు, సర్కస్ ఫీట్లు వగైరాల చూపడు దర్శకుడు. ఎన్నుకున్న కథను నేరుగా చెప్పడం మటుకే చేస్తాడు. అందువల్ల చిత్రం ప్రేక్షకుల హృదయాన్ని సులభంగా పట్టుకోగల్గుతుంది.

ఇందులో మంచివారు, చెడ్డవారు అని వేర్వేరుగా వుండరు; అందరిలోనూ మంచీ వుంటుంది, చెడూవుంటుంది ప్రతిపాత్రా సజీవంగా సహజంగా వుంటుంది.

దోమగా వాసుదేవరావు నటించలేదు; జీవించాడు. అతని ప్రతికదలికా సహజంగా వుంటుంది. ఆ పొలాలవెంట నడవడం, అడుసులో మడకదున్నడం, డప్పు వాయిస్తూ తన్మయుడు కావడం- ఇట్లా ప్రతిఅంగుళంలోనూ మన పల్లెల్లోని ఒక సాధారణ హరిజనుణ్ణి చూస్తున్నట్లే అనిపిస్తుంది.

ఈ చిత్రానికి సంగీతంకూడా కరంత్ సమకూర్చాడు. ఒక్క డప్పుతోనే నేపథ్య సంగీతం సాగిస్తూ సహజగ్రామీణ వాతావరణాన్ని సృష్టిస్తాడు.

ఏ కోణంనుండి చూచినా, ఏ కోణం నుంచి చూచినా 'దోమనదుడి' ఒక ఉత్తమ చిత్రం. ఈ సంవత్సరం దీనికి రాష్ట్రపతి అవార్డు, వాసుదేవరావుకు 'భరత్' అవార్డు రాకపోతే ఆశ్చర్యపడాల్సిందే!

రెడ్డి అండ్ రెడ్డి
నెల్లూరు
ఫోన్లు: ఆఫీసు 666 రెసిడెన్సు 1100
రెఫ్రిజిరేటర్లు, ఎయిర్‌కండిషనర్లు గ్యారంటీగా రిపేరు చేయబడును.
OPAL REFRIGERATOR



ఇల్లు అమ్మబడును

రైల్వేఫీడర్సు రోడ్డులో (ఆమెరికా హాస్పిటల్ డిస్పెన్సరీ గేటుయెదుట) నెం 9-174 గల 12 అంకణముల కట్టుబడి, 7 అంకణముల ఖాళీస్థలము, బావి కలిగిన మిద్దె యిల్లు అమ్మబడును. వివరములకు- అదే యింటిలో విచారించవలసినది.

లయన్స్‌క్లబ్-నెల్లూరు

నరుకూరురోడ్డు, వవాలు పేటలోని కుసుమ హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను నెల్లూరు లయన్స్‌క్లబ్‌వారు గడచిన ఏప్రిలునుండి దత్తతతీసికొని (Adopt) ప్రతినెల ఒకవారముదినాలపాటు అచ్చటి 130 మంది బాలబాలికలకు ఉచిత వైద్యపరీక్ష, మందులు నొసంగబడుచున్నవి. పాఠ్యగ్రంథములు ఇవ్వబడినవి. ప్రస్తుత మున్న పాఠశాలను బాగుపరచుటకు, నూతనముగా నిర్మించుటకు తన్న ఇంటికి రు 1600 ల నగదు ధనసహాయం గావించబడియున్నది.

నెల్లూరు లయన్స్‌క్లబ్‌వారిచే సెర్చ్‌లైటు దొర్ని మెండు జిల్లాస్థాయిలో మేనెల 25వ తేదీనుండి 30 వరకు జరుపబడిన జూనియరుకు సీనియర్లకు వేరువేరుగా జరిగిన పాటీలలో పాల్గొన్న ఇతర ఊర్లనుండి వచ్చిన ఆటగాండ్రకు ఉచిత భోజనవసతి ఏర్పాటు చేయబడిన ది ప్రారంభించినవారికి జిల్లాజడ్జి శ్రీ T. L. N. రెడ్డిగారి అధ్యక్షతన, జిల్లాకలెక్టరు శ్రీసి. అర్జునరావుగారిచే నగదు బహుమతులు ఇవ్వబడినవి. క్రమశిక్షణతో నడచుకొనిన ఆటగాండ్రకు, అంపయర్లకు, లైన్ అంపయిర్లకుకూడ మెమెంటోలు ఇవ్వబడినవి.

డాక్టర్ల రిక్విజిషన్లతోటి ఉచితముగా Oxygen సిలిండరు కట్టువారిచే అవసరమైన రోగులకు ఇవ్వబడుచున్నది ఈసిలిండరు హోటల్ స్వాస్నలో లభ్యమగును.

—కార్యదర్శి

జౌలిష్ లోషన్
గజ్జి తామరకు పేటెంటు మందు అన్ని షాపులలోను దొరకును
ORIENTAL CHEMICAL WORKS RAO (INDORE)

LEO FINANCE AND CHIT FUNDS (P) LIMITED

Require Agents and developement Officers for their branch at Nellore, at 19-C, Trunk Road, Nellore-1

OPENING SHORTLY.

—Apply to the Manager.

శ్రీమతి చేబ్రోలు వనజాక్షమ్మ
జూనియర్ మహిళా కళాశాల - కోట

జూనియర్ కాలేజీలో చేరే విద్యార్థినులకు హాస్టలు వసతి ఏర్పాటు చేయబడినది. పేద విద్యార్థినులకు మాత్రం భోజన వసతి, కాలేజి ఫీజు చెల్లింప నవసరంలేదు.

ఇట్లు,
నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి,
కమిటీ అధ్యక్షుడు.

జమీన్‌రైతు చందా	
సంవత్సరం చందా	రు 25-00
6 మాసములకు	రు 13-00
విడిప్రతి	రు 00-50

జిల్లావార్తలు

(9వ పేజీకొరవ)

కూరగాయల తోటల పెంపకం వగైరా ఉప యోగకరమైన పనులు చెయ్యటం కొరకు ఆత్మకూరు, ఉదయగిరి, పొదలకూరు, బుచ్చి మహిళా మండలాలకు ప్రోత్సాహకరుణాలుగా రు 7200 లు యిచ్చారు.

పెద్దాస్పత్రి నద్ద లక్ష రూపాయలతో ఒక శిశుభవనం నిర్మింప బోతున్నామని; మహిళా సంక్షేమార్థం కేటాయించబడిన 4 లక్షలు మహిళా మండలులకు అప్పు చేయబోతామని జి వ కార్యదర్శి శ్రీ కె. సూర్యనారాయణ తెలియచేశారు. శ్రీమతి రేబాల దమయంతి, శ్రీమతి డి వెంకట శేషమ్మ; ఆత్మకూరు, ఉదయగిరి మండలుల అధ్యక్షురాళ్ళు శ్రీమతి సిహెచ్. సుబ్బమ్మ శ్రీమతి శకుంతల [illegible] ఉపన్య సించారు. శ్రీ సంక్షేమశాఖాధికారిణి శ్రీమతి ముంతాజ్ బేగం వందన సమర్పణ చేశారు. సభానంతరం నృత్యగాన ప్రదర్శనలు జరిగాయి.

12 గంటల్లో 10 గ్రామాలు-మంత్రి మునుస్వామిపర్యటన!

దేవాల మంత్రి శ్రీ దామోదరం మునుస్వామి ఈనెల 8 తేది గూడూరు తాలూకాలో నల్లపరెడ్డి సోదరులు సారథ్యంలో పదిగ్రామాలను 12 గంటల్లో సందర్శించి ఐదు పునాదిరాళ్ళు; మూడు ప్రారంభోత్సవాలు చేసి ధన్యు లయ్యారు.

గూడూరు బి జయమైళ్ళలో వున్న చెన్నూరులో ఒకటిన్నర లక్షతో తయారుకానున్న మంచినీటి పథకానికి పునాదిరాయి వేయడంతో పర్యటన మొదలైంది 'నాటుకుంటే మా [illegible] మన ఎర్రజెండా బొమ్మ [illegible]' అని ఏ ముప్ఫయ్యేళ్ళ క్రితమో 'జమీన్ రైతు' జనకుడు రామానాయుడుగారు వ్రాసిన పాటను గుర్తుచేసే సంఘటన యిది.

తర్వాత మంత్రిబృందం బల్లవోలు వెళ్లి, హరిజన గిరిజనులకు ఆరు ఫిల్టర్ పాయింట్లను శంకుస్థాపన చేశారు. మధ్యాహ్నం కోటకు చేరి, హరిజనవాడ కేశవరామును పునాదిరాయి వేశారు. కోటలో 20 వేలు వెచ్చించి నిర్మించిన శ్రీమతి నెల్లూరి శ్రీదేవమ్మ ప్రాథమిక పాఠశాలాభవనానికి ప్రారంభోత్సవం కత్తిరించారు. తర్వాత బుర్జానిపాళెంలో పట్టాన్ర పథకం క్రింద మంజూరైన మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. వల్లూరు వెళ్లి హరిజనవాడల్లో మంచినీళ్ళకై పడుతున్న పాట్లు కళ్ళారా చూదారు శ్రీహరికోట దీవుల ఖాళీచేసి వచ్చినవారు నిర్మించుకొన్న శ్రీహరిపురంలో మంత్రి ఉపన్యసించారు. బాసపాళెం, శివలపూడి గ్రామాల్లో మంచినీటిపథకాలకు పునాదిరాళ్ళు వేశారు. రావిగుంటపాళెంలో వైద్య కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సభలన్నిటికీ శాసనసభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి అధ్యక్షించాడు. సముద్రతీర గ్రామాలకు మంచినీరు, రహదార్ల సౌకర్యాలు కల్పించాల్సిందిగా శ్రీ చంద్రశేఖరరెడ్డి కోరాడు.

కోవూరు సమితిలో ఐ. ఓ. బి. అప్పులు

నెల్లూరు ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంకు వారు ఇటీవల కోవూరు సమితిలోని గుండాలమ్మపాళెం, తలమంచి, పాటూరువల్లి, ఐడవలూరు గ్రామాలకు చెందిన 64 మంది హరిజన గిరిజనాది బలహీనవర్గాలవారికి పాడి బర్రెలు కొనుగోలుగాను రు 40960 లు అప్పుగా యిచ్చారు. ఐ. ఓ. బి. ఏజెంటు శ్రీ జయ వేలు ఈ ఋణాలు పంపకం చేశారు.

దాలిరెడ్డిపాళెం సర్పంచ్‌పై గూడూరుకోర్టు తీర్పు

దాలిరెడ్డిపాళెం సర్పంచ్ శ్రీమతి బుర్లా రమణమ్మ తన పదవిని కోల్పోయిందని గూడూరు డిస్ట్రిక్ట్ మున్సిఫ్ తీర్పు ఇచ్చారు. ఇంటివన్ను వసూళ్ళుకగాను తొమ్మిది మందిమీద ఆమె వేసిన దావాలు త్రోసివేస్తూ, ఆమె చట్టప్రకారం మూడ్నెలపాటు పంచాయితీ సమావేశాలు జరపలేదు గనుక తన సర్పంచ్ పదవిని కోల్పోయిందని కోర్టు పేర్కొన్నది.

ఆత్మకూరు నకిలీ డాక్టరు-యువతిమీద అఘాయిత్యం!

ఆత్మకూరులో 'పిల్లల స్పెషలిస్టు' అనే పేరుతో ఒకటిన్నర సంవత్సరం క్రితం కడప జిల్లానుండి దిగుమతి అయిన ఒకానొక నకిలీ డాక్టరు ఒక యువతిమీద అఘాయిత్యం చేయబోయి తన రంగు బయట వేసుకొన్నాడు.

ఆ 'డాక్టరు'గారు అసలు పేరేమిటో గాని నకిలీపేరు 'రాజారెడ్డి' అట; డిగ్రీ డి. జి. ఎం. అట! 7 తేది ఉదయం ఉదయగిరి తాలూకా కమ్మపాళెం నుంచి ఒక ఇరవయ్యేళ్ళ యువతిని ఆమె మేనమామ ఆ 'డాక్టరు' వద్దకు తీసుకొచ్చాడట. 'డాక్టరు'గారు ఆ పెద్దాయన కింకేదో పని పురమాయించి పంపేసి, ఆమెను పరీక్షించాలనే నెపంతో గదిలోకి తీసుకెళ్ళి చెరచబోయాడట. ఇంతలో గలభా జరిగింది.

మర్నాడు ఆ మె భర్త వచ్చి పోలీసు రిపోర్టు యిచ్చాడు: శ్రీమాన్ డాక్టరుగారు ప్రాక్టీసు వదలి స్టేషనుకు చేరారు.

జనవాణి

(2 వ పేజీ కొరవ)

కూడా ప్రయాణీకులను ఎక్కించుకోవచ్చు కదా.

ఇక నెల్లూరు చుట్టుప్రక్కల గ్రామాలకు వెళ్ళే బస్సుల అందరకుయింతా అంతా కాదు. ప్రయాణీకులను ఎక్కించుకోవడం, ఎక్కించుకొనకపోవడం కండక్టరు దయాదాక్షిణ్యాలమీద ఆధారపడివుంటుంది. ఎలా 'ప్రజాసేవే మా కర్తవ్యం' అంటారు ఆర్. టి. సి వారు.

—ఒక ప్రయాణీకుడు

★

మోమిడి బస్సులు

గూడూరు- మోమిడి రహదారికి ఇరువైపులా దాదాపు యాభై గ్రామాలైనా వుంటాయి. ఆరూట్లో మూడుబస్సులు నడుస్తున్నాయి – గూడూరు, మోమిడి మధ్య రెండు ప్రయివేటు బస్సులు, నెల్లూరునుంచి వల్లమాలకు ఒక ఆర్. టి సి బస్సు

ప్రయివేటు బస్సులు రోజొక్కొక్కటి పదేసి ట్రిప్పులు తిరగాల్సివుంటే, ఆరు పర్యాయాలుమాత్రం తిరుగుతున్నాయి. నిర్ణీతసమయానికి బయల్దేరవు, చేరవు. రెండుబస్సుల్లో ఎప్పుడూ ఏదో ఒకటి రిపేరులో వుండాల్సిందే! పైగా ఛార్జీలు కూడా ఒక పద్ధతి ప్రకారం వుండవు. ఉదయం, సాయంకాలం అవి బస్సులుకావు; పుష్పక విమానాలే!

ఆర్. టి. సి. బస్సుకూడా అంతంతమాత్రంగానే వుంది. దానికి ఒక టైము అంటూ లేదు. పోయిన నవంబరు 10 తేదీన ఈ విషయాన్ని ఆర్. టి. సి. వారికి, కలెక్టరు, ఆర్. టి. ఓ కు, రవాణా మంత్రి గారికికూడా విన్నవించుకొన్నాము. కాని యింతదాకా ఫలితం కనబడకపోవడం మా దురదృష్టం!

అధికారులు ఒక్కసారి గూడూరు ఆస్థానకు వచ్చి విచారిస్తే, పరిస్థితి కళ్ళారాచూస్తే అర్థమవుతుంది.

—నెలబల్లి రామచంద్రారెడ్డి

పాలిచర్లవారిపాళెం

మేము-మీరు

(2 వ పేజీ కొరవ)

బైపాస్‌రోడ్డువేస్తే ఊరికి [illegible] పంటపొలాలగుండా పోయే రోడ్డులోనికి కల్వర్టులు పోల్చి వుంటుంది. అందుకు చెక్కు వెల్లింపు కాల్వకు లక్షరూపాయలు వెచ్చించి బ్రిడ్జి కట్టించాలి; రైతులకు లక్ష రూపాయలు పరిహారం చెల్లించాలి. రోడ్డును షుమారు 20 అడుగుల ఎత్తు పెంచాలి; అందుకొక లక్ష అవుతుంది. ఇకపోతే పక్కారోడ్డు వెయ్యడానికి మరొకలక్ష కావచ్చు.

ఇంత చేసినా ఆ బైపాస్‌రోడ్డు గ్రామానికి నాలుగు ఫర్లాంగుల దూరంలో పోతుంది గనుక గ్రామస్థులకు అంత సౌకర్యంకాదు. అంతకంటే గ్రామంలోని దురాక్రమణలను తొలగించడమే ఉత్తమం కదా!

తోటపల్లిగూడూరు —'రాధామాధవ్'



గూడూరు సంస్కృతీ సమ్మేళనం నాటిక పోటీల్లో 'ఊరుమ్మడి బ్రతుకు'ల్లో నటించిన పి. సురేష్‌బాబుకి ఉత్తమ నటుడు బహుమతిని ఊర్వశి శారద అందిస్తూంది. మధ్య సమ్మేళన సహాయ కార్యదర్శి సి. వి. శేషయ్య

మార్కాపురం డి. ము. కోర్టులో

O. S. 49/75 E. P. 149/75

గోనుగుంట్ల సుబ్బయ్య -డి. హో.

సని డి గుండయ్య, సన్ ఆఫ్ క్రిష్ణయ్య-నాయుడిపిరి పాలెం మార్కాపురం-జె. ది.

ఈ నెంబరున డి. హెచ్. జె. డి. తాలూకా పెద్దాలదారులా ఆస్తికి విక్రయ షరతులు నిర్ణయించు నిమిత్తం 28-7-76 తేదికి వాయిదా వేసినందున ఆక్షేపణవున్న యెడల పైతేది ఉదయం 10 గంటలకు పైకోర్టువారి యెదుట హాజరుకాగలరో నీ పరోక్షమందు తీర్మానించబడును.

—అన్నమరాజు సోమసుందరం,

డి. హెచ్ అడ్వొకేటు.

గీతా ఆర్ట్ ప్రొడక్షన్స్ సమర్పించు



బంగారు పతకం

జూలై 2 విడుదల

ఒక నటుని నటనాజీవితానికి అత్యున్నత అగ్రస్థానం ఏమిటంటే అతడు ధరించిన ఒక విశిష్టమైన పాత్రను వేరొక భాషలోని అగ్రనటులు తాము ఆ వేషానికి అంతటి న్యాయము చేకూర్చలేమని ఒప్పుకోవటం, అటువంటి స్థానం ఒకనాడు 'దేవదాసు' సందర్భముగా అక్కినేనివారికి కలిగింది. ఈనాడు **"బంగారు పతకం"** లోని **శివాజీ** నటనను చూసి ఉత్తర భారతదేశంలోని ముగ్గురు అగ్రనటులు తాము ఆ పాత్రను చేయలేమని, చేసినా న్యాయము చేకూర్చలేమని మనస్ఫూర్తిగ ఒప్పుకొన్నారు. అటువంటి పాత్రను శివాజీ ధరించగా "గీతా ఆర్ట్ ప్రొడక్షన్స్" వారి **"బంగారు పతకం"** లో మనం **జూలై 2 వ తేది** నుండి చూడబోతున్నాం. కథాబలాన్ని మాత్రమే ప్రధానంగ భావించే గీతా ఆర్ట్ ప్రొడక్షన్స్ వారు ఈ కథను ఎన్నుకోవడం విశేషంకాదుగాని ఈ చిత్రాన్ని చూచినవారు ఇంతవరకు వచ్చిన అన్ని 'శివాజీ' సినిమాల రికార్డులను ఇది బద్దలుకొడుతుందనడం విశేషం. ఈ సినిమాకు నిర్మాతలు "దేవుడే దిగివస్తే" "బంట్రోతుభార్య" నిర్మించిన దాసరి సత్యనారాయణ, అల్లు అరవింద్‌లు. కంఠాభరణం, కళావాచస్పతి జగ్గయ్య, మాటలు, పాటలు : రాజశ్రీ, సంగీతం : సత్యం

—సాధన చెంగయ్య.

నెల్లూరు ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)